# రాష్ట్ర ప్రాజెక్టులకు ఆర్థిక సాయం, అనుమతులు ఇప్పించండి

ప్రాంతీయ రింగ్ రోడ్ %2016లో కేంద్ర రహదారుల మంత్రిత్వ శాఖ (%వీశీ=ఎ%) ఈ ప్రాజెక్టును "సూత్రప్రాయంగా" ఆమోదించింది. 2022 జూలై 3న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు విజయ సంకల్ప సభలో 350 కిలోమీటర్ల ప్రాంతీయ రింగ్ రోడ్ నిర్మాణాన్ని ప్రస్తావించారు.
ప్రాజెక్టు వ్యయం: ?34,367.62 కోట్లు
ౢ వివరాలు: ఉత్తర మరియు దక్షిణ కారిడార్లకు కేంద్రం ఆర్థిక ఆమోదం ఇప్పటికీ ఇవ్వలేదు. భూమి సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం 50% ఖర్చును భరించడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

రేడియల్ రోడ్ అభివృద్ధి
హైదరాబాద్ మెట్రో కారిడార్‌లోని 10 కొత్త గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్ల అభివృద్ధి ద్వారా నగర విస్తరణకు ప్రణాళిక రూపొందించారు.
ప్రాజెక్టు వ్యయం: ?45,000 కోట్లు

మెట్రో రైల్ ఫేజ్-2 హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు సంబంధించి మొత్తం 76.4 కి.మీ మేర కొత్త కారిడార్లను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించాము. ప్రాజెక్టు వ్యయం: ?24,269 కోట్లు

మూసీ నది తీరాభివృద్ధి (%వీబంఱ =అజవతీటతీశీత్ ఐవజవశ్రీశీజూఎవత్):%మూసీ నదికి పునరుజ్జీవన ప్రాజెక్టు, బాపు ఘాట్ వద్ద గాంధీ సరోవర్ అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు.
ౢ ప్రాజెక్టు వ్యయం: ?14,100 కోట్లు

గోదావరి-మూసీ నదుల అనుసంధానం:
గోదావరి నుంచి 5 టీఎంసీ నీటిని మళ్లించి మూసీ నదిని శుద్ధి చేయడం.
ౢ ప్రాజెక్టు వ్యయం: ?7,440 కోట్లు

హైదరాబాద్ నగరానికి సీజంఎ %హైదరాబాద్ నగరానికి 7,444 కి.మీ పొడవునా సీవరేజ్ మాస్టర్ ప్లాన్ రూపొందించబడింది.
ప్రాజెక్టు వ్యయం: ?17,212.69 కోట్లు

వరంగల్ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రణాళిక:
రాష్ట్రంలోని రెండో అతిపెద్ద నగరం వరంగల్ కోసం సమగ్ర డ్రైనేజీ ప్రణాళిక.
ౢ ప్రాజెక్టు వ్యయం: ?4,170 కోట్లు

బందర్ పోర్ట్ నుండి హైదరాబాదు డ్రై పోర్టుకు గ్రీన్‌ఫీల్డ్ హైవే:
బందర్ పోర్ట్ మరియు హైదరాబాదు మధ్య ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం.
ౢ ప్రాజెక్టు వ్యయం: ?17,000 కోట్లు

సింగరేణి బొగ్గు బ్లాక్ కేటాయింపు %తెలంగాణలోని గోదావరి వ్యాలీ బొగ్గు బ్లాకలను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌కు కేటాయించాల్సిందిగా అభ్యర్థన.

సెమీకండక్టర్ మిషన్:
సెమీకండక్టర్ తయారీ కోసం హైదరాబాదు అనుకూలమైన కేంద్రంగా అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టడం.

మొత్తం వ్యయం: ?1,63,559.31 కోట్లు

మీ సముచిత జోక్యంతో ఈ ప్రాజెక్టులకు మంజూరులను పొందడంలో రాష్ట్రానికి సహాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని ఆ లేఖలో పేర్కొన్నారు.

# దేశంలోకి అక్రమ వలసలపై ఉక్కుపాదం

దేశంలోకి అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపుతానని గతంలోనే ప్రకటించిన ట్రంప్ ఆ దిశగా తొలి అడుగు వేశారు. అమెరికా అధ్యక్షుడి ప్రమాణస్వీకారం తరువాత కొన్ని నిమిషాల వ్యవధిలోనే సీబీపీ ఓన్ బోర్డర్ యాప్ సేవలను ముగిస్తున్నట్టు కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ శాఖ సోమవారం ప్రకటించింది. నైరుతి సరిహద్దు వెంబడి ఉన్న పోర్ట్ ఆఫ్ ఎంట్రీల మీదుగా అమెరికాలోకి ప్రవేశించేందుకు సీబీపీ యాప్ ద్వారా అపాయింట్‌మెంట్స్ బుక్ చేసుకునే సౌలభ్యం ఇకపై ఉండదని సీబీపీ శాఖ తన అధికారిక వెబ్‌సైట్‌లో ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం జారీ చేసిన అపాయింట్‌మెంట్స్ అన్నీ రద్దు చేస్తున్నట్టు పేర్కొంది. మెక్సికో సరిహద్దుగా మీదుగా అమెరికాలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్న వారందరికీ ఈ నిర్ణయం శరాఘాతంగా మారింది
తొలి ప్రసంగంలోనే తానేం చేయబోయేది చెప్పిన ట్రంప్!

ఏమిటీ సీబీపీ వన్ యాప్..

ఉపాధీ కోసం మెక్సికో సరిహద్దు మీదుగా అమెరికాలో ప్రవేశించే వారి కోసం ఈ యాప్ రెడీ చేశారు. ఈ యాప్‌లో దరఖాస్తు చేసుకున్న వారిలో రోజుకు 1450 మందిని లాటరీ ద్వారా ఎంపిక చేసి అమెరికాలోకి ప్రవేశించేందుకు అనుమతిస్తారు. మెక్సికో సరిహద్దు వెంబడి ఉన్న 8 బార్డర్ క్రాసింగ్‌ల మీదుగా వీరిని ఉపాధి నిమిత్తం అమెరికాలోకి ప్రవేశించేందుకు అనుమతిస్తారు. అమెరికా అధ్యక్షుడు జారీ చేసే ఇమిగ్రేషన్ పెరోల్ అనే ఆదేశాల సాయంతో వీరిని అమెరికాలోకి అనుమతిస్తారు. ఇక ట్రంప్ రాకతో నిమిషాల వ్యవధిలోనే ఈ సీబీపీ యాప్‌కు ముగింపు పడింది.

# అమెరికాలో మరో తెలుగు యువకుడు దారుణ హత్య

స్వదేశాన్ని వీడి అమెరికాకు వెళ్తుంటారు ఎందరో. అక్కడే ఎంతో కష్టపడి చదువుకోవడమే కాకుండా.. ఉద్యోగాలు సంపాదించి స్థిరపడిపోతుంటారు. కానీ అమెరికాలో పెరిగిపోతున్న గన్‌కల్చర్‌కు ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా ఇండియా నుంచి వెళ్లిన ఎంతో మంది.. అక్కడి దుండగుల ఆకృత్యాలకు బలయ్యారు. తాజాగా ఉన్నత చదవుల కోసం వెళ్లిన ఓ యువకుడు.. తన కలలు నెరవేరకుండానే ఓ దుండగుడి చేతిలో హత్యకు గురయ్యాడు. ఇంతకీ ఎవరా యువకుడు.. అమెరికాలో ఏం జరిగింది.. ఇప్పుడు చూద్దాం.
అమెరికాలో హైదరాబాద్ యువకుడిపై దుండగులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు హైదరాబాద్‌కు చెందిన రవితేజగా గుర్తించారు. నగరంలోని చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆర్కేపురం గ్రీన్ హిల్స్ కాలనీలో రవితేజ కుటుంబం నివాసం ఉంటోంది. 2022 మార్చిలో రవితేజ పై చదువుల కోసం అమెరికాకు వెళ్లాడు. మాస్టర్స్ పూర్తి చేసి ఉద్యోగ అన్వేషణలో ఉన్నాడు రవితేజ. ఈ క్రమంలో అమెరికాలోని వాషింగ్టన్ ఏస్‌లో గత రాత్రి ఒక్కసారిగా యువకుడిపై దుండగులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. తీవ్రంగా గాయపడిన రవితేజ ఘటనా స్థలంలోని ప్రాణాలు కోల్పోయాడు.
సమాచారం అందిన వెంటనే అక్కడి పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని ఆస్పత్రికి తరలించారు. రవితేజ మృతి సమాచారాన్ని హైదరాబాద్‌లోని కుటుంబసభ్యులకు తెలియజేశారు. రవితేజ మృతితో ఆర్కేపురంలో విషాదఛాయులు అలముకున్నాయి. ఉన్నత విద్యను పూర్తి చేసి.. ఉద్యోగం చేస్తూ తమకు అండగా ఉంటాడని భావించిన బిడ్డ ఇలా హత్యకు గురవడంతో రవితేజ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. రవితేజ మృతదేహాన్ని స్వదేశానికి రప్పించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

**హైదరాబాద్, జనవరి 20 (అక్షరం న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు లో కీలక పరిణామం చోటు చేసుకుంది. అమెరికాలో తల దాచుకున్న తెలంగాణ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబి) మాజీ చీఫ్ ప్రభాకర్ రావు శ్రవణరావు ఇద్దరినీ రాష్ట్రానికి రప్పించేందుకు హైదరాబాద్ పోలీసులు 'నేరస్తుల అప్పగింత' అస్త్రంను ప్రయోగించనున్నారు. కరుడుగట్టిన నేరస్తులను అప్పగించే విషయంలో భారత్‌కు అమెరికాకు మధ్య ఒప్పందం ఉంది. ఈ ప్రక్రియలో భాగంగా సీఐడీ అధికారులు కేంద్రానికి నివేదికను పంపారు. విదేశీ వ్యవహారాల శాఖ నుండి అమెరికా ప్రభుత్వానికి నివేదిక వెళ్ళనుంది. ప్రభాకర్ రావు, శ్రవణరావులను తిరిగి దేశానికి రప్పించడానికి పోలీసులు సకల ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ప్రభాకర్ రావు అమెరికాలో గ్రీన్ కార్డ్ పొందారు. మరోవైపు శ్రవణరావు వీసా గడువు ముగిసిన అమెరికాలో అక్రమ వలసదారుగా ఉంటున్నారు. ఇప్పటికే హైదరాబాద్ పోలీసులు రెడ్ కార్నర్ నోటీసుకు కసరత్తు చేశారు. కాగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంది. ఈ కేసులో ఇప్పటికే పోలీసు ఉన్నతాధికారులు అరెస్ట్ అవగా.. రాజకీయ నాయకులు కూడా అరెస్ట్ అవుతారంటూ కాంగ్రెస్ నేతలు ప్రకటిస్తూ వస్తున్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎస్ఐబీ కేంద్రంగా ఫోన్ అక్రమ ట్యాపింగ్‌కు పాల్పడినట్లు పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో 2023 మార్చి 10న కేసు నమోదైంది. ఆ మరుసటిరోజే డీఎస్పీ దుగ్యాల ప్రణీత్‌రావును అరెస్ట్ చేశారు. అయితే ఈ కేసులో ప్రధాన నిందితులు ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావు అప్పటికే అమెరికా వెళ్లిపోయారు. ప్రభాకర్‌రావు మార్చి 11నే అమెరికాకు వెళ్లారు. అక్కడ అరోరాలో ఉంటున్నారు. శ్రవణ్‌రావు మార్చి 20న అమెరికా వెళ్లారు. ఫ్లోరిడా రాష్ట్రం మియామిలో ఉంటున్నారు. ఈ కేసులో సీఐడీ అధికారులు ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావుల కుటుంబసభ్యులను విచారించారు. ఈ నేపథ్యంలో ఇద్దరు నిందితులు న్యాయస్థానంలో వేర్వేరుగా మెమోలు దాఖలు చేశారు. ప్రభాకర్‌రావు గతేడాది జూన్‌లోనే వస్తానని పేర్కొన్నారు. తనకు ఆరోగ్యం బాగోలేదని, వైద్యచికిత్స నిమిత్తం అమెరికాలో ఉన్నట్లు వివరించారు.

మరోవైపు ఆసుపత్రిలో ఉన్న తన సోదరి కోలుకున్నాక వస్తానని శ్రవణ్‌రావు తన మెమోలో పేర్కొన్నారు. అయితే ఇద్దరూ ఇప్పటి వరకు తిరిగి రాలేదు. వారిద్దరి వీసా గడువు ముగిసిపోయింది. పునరుద్ధరణ కోసం తెలంగాణ రీజనల్ పాస్‌పోర్ట్ కార్యాలయానికి దరఖాస్తు చేయలేదని పోలీసులు గుర్తించారు. ప్రభాకర్‌రావు అమెరికాలోనే గ్రీన్‌కార్డు పొందినట్లు తర్వాత వెల్లడైంది. పోలీసులు మాత్రం తమకు అధికారిక సమాచారం రాలేదని చెబుతున్నారు. శ్రవణ్‌రావు వీసా గడువు ముగిసినా అమెరికాలో అక్రమ వలసదారుగా ఉన్నట్లు నిర్ధారణకు వచ్చారు. ఆ ఇద్దరినీ హైదరాబాద్‌కు తీసుకువచ్చేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నున్నారు. తాజాగా 'నేరస్తుల అప్పగింత' అస్త్రంను ప్రయోగించడం చర్చనీయాంశంగా మారింది.

# గ్రామసభలను విజయవంతంగా నిర్వహించాలి

**ప్రజాభిప్రాయం మేరకు, ప్రజల సమ్మతితో గ్రామసభలు.**
**గ్రామ సభలలో సంక్షేమ పథకాలు అర్హుల పూర్తి జాబితా ప్రదర్శించాలి.**
**చిట్టచివరి అర్హుల వరకు సంక్షేమ పథకాలు అందాలి, ఇది నిరంతర ప్రక్రియ..**
**గ్రామ సభలలో సంక్షేమ పథకాల దరఖాస్తులు స్వీకరించడానికి ప్రత్యేకమైన కౌంటర్లు ఏర్పాటు చెయ్యాలి.. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**




**భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం /జనవరి 20/ అక్షరం న్యూస్ –**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26 నుంచి అందించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాల అమలులో భాగంగా రేపటినుండి నుండి 24 వరకు నిర్వహించు గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు,తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు,ఎంపీఓలు, పంచాయతీ సెక్రటరీలు మరియు సంబంధిత అధికారులతో గ్రామ సభల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి, గ్రామసభల నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, చేపట్టవలసిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేపటినుండి నిర్వహించు గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామసభల నిర్వహణ ఈ వార్డులో ఏ రోజు గ్రామ సభలో నిర్వహించేది ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలన్నారు. గ్రామసభల నిర్వహణకు టెంట్లు, మైక్ సెట్ లు, త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజాభిప్రాయం మేరకు ప్రజల సమ్మతితో గ్రామసభలు నిర్వహించాలన్నారు. గ్రామసభలు నిర్వహించు గ్రామపంచాయతీ సెక్రటరీలకు తగిన అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభలలో సంక్షేమ పథకాల పట్ల ప్రజల సందేహాలను అధికారులు నివృత్తి చేయాలన్నారు. గ్రామ సభలకు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనేలా చర్యలు చేపట్టాలని, సంక్షేమ పథకాలు గురించి అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. సంక్షేమ పథకాల అర్హుల పూర్తి జాబితాను గ్రామ సభలలో ప్రదర్శించాలని అన్నారు.

చాలా సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న రేషన్ కార్డ్ దరఖాస్తులు మరియు ఇంటింటి కుటుంబ సర్వే ఆధారంగా రేషన్ కార్డు లేని వారికి ప్రభుత్వమే కొత్త రేషన్ కార్డు మంజూరు చేయుటకు గాను విడుదల చేసిన అర్హుల జాబితాను గ్రామ సభలలో ప్రదర్శించాలన్నారు. అర్హులైన అందరికీ రేషన్ కార్డు అందుతుందని, జాబితాలో పేరు రాని అర్హుల వద్దనుండి దరఖాస్తులను తీసుకునేందుకు వీలుగా గ్రామసభలలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ సేవ కేంద్రాలలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న జాబితా మరియు మార్పులు చేర్పులు కోసం దరఖాస్తు చేసుకున్న జాబితాను కూడా గ్రామ సభలలో ప్రదర్శించాలన్నారు. చిట్ట చివరి అర్హుల వరకు సంక్షేమ పథకాలు అందేలా తగిన చర్యలు చేపట్టాలని, సంక్షేమ పథకాల అమలు అనేది నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ తెలిపారు గ్రామ సభలలో నాలుగు సంక్షేమ పథకాలకు వచ్చినటువంటి దరఖాస్తుల వివరాలను, మరియు గ్రామసభ తీర్మానాలను నిర్దేశిత పట్టిక ద్వారా నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పౌరసరఫరాల అధికారి రుక్మిణి, పిడి హౌసింగ్ శంకర్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఏవో రమాదేవి మరియు వ్యవసాయ శాఖ ఏ డి లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 'స్థానికత'పై సుప్రీంకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ, జనవరి 20 :
తెలంగాణలో ఎంబీబీఎస్ కోర్సు చదివిన వారిని మెడికల్ పీజీ సీట్ల భర్తీలో స్థానికులుగా పరిగణించాలన్న హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిని విచారణకు స్వీకరించిన ధర్మాసనం హైకోర్టు తీర్పుపై స్టే ఇవ్వడానికి మాత్రం నిరాకరించింది. ఎటువంటి వాదనలు వినకుండా స్టే ఇవ్వడం కుదరదని తేల్చి చెప్పింది. తెలంగాణ మెడికల్ కాలేజీల(పీజీ), పీజీ (ఆయుష్) కోర్సుల నిబంధనలు 2021ను సవరిస్తూ గతేడాది అక్టోబర్ 28న రాష్ట్ర ప్రభుత్వం జీఓలు 148, 149 జారీ చేసింది.దీనిని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టిన హైకోర్టు.. తెలంగాణలో ఎంబీబీఎస్ కోర్సు చదివిన వారిని మెడికల్ పీజీ సీట్ల భర్తీలో స్థానికులుగా పరిగణించాలని తేల్చిచెప్పింది. తెలంగాణ వెలుపల ఎంబీబీఎస్ పూర్తి చేసిన అభ్యర్థులకు రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం 'స్థానికత' వర్తింపజేయాలని ఆదేశించింది. హైకోర్టు తీర్పును డిసెంబర్ 18న తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఆ పిటిషన్‌ను సోమవారం జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. హైకోర్టు వివరణాత్మక తీర్పు ఇచ్చిందని, మెరిట్స్‌లోకి వెళ్లకుండా స్టే ఇవ్వడం సరికాదని అభిప్రాయపడింది. తదుపరి విచారణను 29కి వాయిదా వేసింది.

# దావోస్‌లో తెలుగు రాష్ట్రాల పెట్టుబడుల రేస్

రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ పెట్టుబడులపై ముఖ్యమంత్రుల మధ్య చర్చ జరిగింది.జ్యూరిక్ విమానాశ్రయంలో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులకు యూరప్ టీడీపీ ఫోరం సభ్యులు, ప్రవాసాంధ్రులు స్వాగతం పలికారు.అలాగే జ్యూరక్‌లోని హోటల్ హిల్టన్‌లో "తెలుగు డయాస్పోరా మీట్"లో చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. యూరప్ దేశాల్లో నివసిస్తున్న తెలుగు పారిశ్రామికవేత్తలు..పలు కంపెనీల %జజుూ%లు పాల్గొన్నారు. దావోస్‌లో తనకు స్వాగతం పలికిన యూరఫ్‌లోని తెలుగు వారికి సీఎం చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు జ్యూరిచ్ వెళ్లిన ఏపీ అత్యున్నత స్థాయి బృందంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, అధికారుల బృందం, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉన్నారు.

# కేసీఆర్‌పై కాళేశ్వరం కమిషన్ ఫోకస్


విచారించాలనే నిర్ణయానికి కమిషన్ వచ్చింది.కాగా.. సంక్రాంతి పండుగ సందర్భంగా విచారణకు కాస్త బ్రేక్ ఇచ్చిన కాళేశ్వరం కమిషన్ చైర్మన్ పీసీ చంద్ర ఘోష్ తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు. ఇక మరింత వేగంగా కమిషన్ విచారణ సాగనుంది. రేపటి (మంగళవారం) నుంచి తిరిగి కమిషన్ విచారణ ప్రారంభంకానుంది. పలువురు ఫైనాన్స్ ఉద్యోగులకు కాళేశ్వరం కమిషన్ నోటీసులు పంపింది. ఈ క్రమంలో రేపటి నుంచి ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఫైనాన్స్ విభాగం ఉద్యోగులు, కాంట్రాక్ట్ సంస్థలను కమిషన్ వరుసగా విచారించనుంది. ఈ దఫా విచారణలో వి.ప్రకాష్‌ను బహిరంగ విచారణకు కాళేశ్వరం కమిషన్ పిలువనుంది. మాజీ ఈఎన్‌సీని మరొక్కసారి బహిరంగ విచారణకు పిలిచే అవకాశం ఉంది. ఈ సెషన్‌లో క్రాస్ ఎగ్జామినేషన్ ప్రక్రియను కమిషన్ ముగించనుంది. ఇప్పటివరకు ఫైనాన్స్ అండ్ పాలసీ, టెక్నికల్ అంశాలపై విచారణను పూర్తి చేసింది కమిషన్. నిబంధనలు పాటించకుండా నిధులు విడుదల చేసినట్లు గుర్తించింది. నిబంధనలు పాటించని అధికారులపై సెక్షన్ 70 ప్రకారం చర్యలు తీసుకావాలని సూచించింది. పనులు పూర్తి కాకుండానే బిల్లులు విడుదల చేసినట్లు కాళేశ్వరం కమిషన్ గుర్తించింది.

# రేషన్ కార్డులపై మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన

ఇప్పుడు తాము ఇస్తుంటే అడ్డుకుంటున్నారని విరుచుకుపడ్డారు. జాబితాలో పేర్లు రాని వాళ్లు ప్రజావాణి, గ్రామసభల్లో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. రేషన్ కార్డుల ప్రక్రియ పూర్తి కాగానే ప్రతీ వ్యక్తికి 6కిలోల సన్నబియ్యం ఇవ్వబోతున్నామని ప్రకటించారు. కొత్త రేషన్ కార్డులపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. దేనిపై విమర్శలు చేయాలో తెలియక ప్రజల్లో పలుచన అవుతున్నారని విమర్శించారు. మాజీ మంత్రి హరీష్ రావు పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 40 వేలకు మించి రేషన్ కార్డులు ఇవ్వలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సన్న బియ్యం పంపిణీ వల్ల రూ.11వేల కోట్ల భారం తమ ప్రభుత్వంపై పడుతుందని అన్నారు. ట్రిబ్యునల్ తీర్పుపై హరీష్‌రావు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కృష్ణ జలాల్లో 299 టీఎంసీలను తెలంగాణకు అంగీకరిస్తూ కేసీఆర్ - హరీష్ రావు సంతకాలు చేశారని గుర్తుచేశారు. పోతిరెడ్డి పాడు, రాయసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు విషయంలో కేసీఆర్ కళ్లు మూసుకున్నారని విమర్శించారు. కేసీఆర్ పాలనలో కృష్ణా జలాల నీటి వాటాల్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# అర్హులైన వారికే సంక్షేమ పథకాలు...


**దళారులను నమ్మి మోసపోకండి...**
**టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు.**



**భద్రద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 20/ అక్షరం న్యూస్**
అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని లబ్ధిదారులెవరు కూడ మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రజాప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీల అమలుతో పాటు ఇంకొన్ని పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తుందని నాగా సీతారాములు హామీ ఇచ్చారు. ఇప్పటికే జరిగిన ఇందిరమ్మ కమిటీల సర్వే ఆధారంగా అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయించడం జరుగుతుందని, 21 నుండి 24 వరకు జరిగే వార్డు సభలో ప్రజలు పాల్గొనాలని ఆయన కోరారు. జనవరి 26 నుంచి రైతు భరోసా పంట పెట్టుబడి సాయం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను అమలు చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఈ తరుణంలో సంక్షేమ పథకాలు ఇప్పిస్తామంటూ ఎవరైనా దళారులు మిమ్మల్ని మభ్యపెట్టాలని చూస్తే వారి గురించి అధికారులకు, పోలీసులకు తెలియచేయాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఎలాంటి అవినీతి అక్రమాలు, వివక్ష లేకుండా అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు అందిస్తామని ఆయన అన్నారు.

# ఆర్.జె.ఎస్.ఎస్ అధ్యక్షుడిగా యెర్రా సర్వేష్ నియామకం

**భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం /జనవరి 20/ అక్షరం న్యూస్ – :**



రాజేందర్ సేవా సంస్థ అధ్యక్షుడిగా యెర్రా సర్వేష్ ను నియమిస్తూ సంస్థ వ్యవస్థాపకులు యెర్రా కామేష్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత 21 సంవత్సరాలుగా రాజేందర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో పలు క్రీడా పోటీలు, రక్తదానం, డాన్స్ పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలేకాకుండా కరోనాలాంటి విపత్కర పరిస్థితులలో ప్రజలకు నిత్యావసరాల పంపిణీ వంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. దివంగత రాజేందర్ చిన్న తమ్ముడైన సర్వేష్ కు ఈ భాధ్యతలను అప్పగించడం జరిగిందని, గతంలో మాదిరిగానే భవిష్యత్తులో కూడా ఈ సేవా సంస్థ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఆర్.జె.ఎస్.ఎస్ అధ్యక్షుడిగా నియమితుడైన సర్వేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు స్వచ్ఛంద సేవా సంస్థలకు సహకరించాలని కోరారు. తనపై నమ్మకంతో ఆర్.జె.ఎస్.ఎస్ అధ్యక్షుడిగా నియమించిన వ్యవస్థాపక అధ్యక్షులు యెర్రా కామేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# నిధుల కేటాయింపులో రాజకీయాలకు తావివ్వను

పట్టణాభివృద్ధికి అవిశ్రాంతంగా కృషి చేస్తా
వారం వ్యవధిలోనే రూ.8.37కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
ప్రస్తుత పాలకవర్గానికి గుర్తింపు తెచ్చేందుకే ముమ్మరంగా శంకుస్థాపనలు
కొత్తగూడెం మున్సిపాలిటీలో రూ.4.42కోట్ల అభివృద్ధి పనులకు కూనంనేని శంకుస్థాపన







**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.20/అక్షరం న్యూస్:**
కొత్తగూడెం పట్టణ సమగ్రాభివృద్ధికి, ప్రజలకు కనీస మౌలిక వసతుల కల్పనకు అవిశ్రాంతంగా కృషి చేస్తానని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీలోని పది వార్డుల్లో రూ.4.42కోట్ల డిఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న 31 అభివృద్ధి పనులకు సోమవారం ఎమ్మెల్యే కూనంనేని శంకుస్థాపన చేశారు. శంకుస్థాపనల అనంతరం ఏర్పాటు చేసిన సభల్లో అయన మాట్లాడారు. ఈ నెల 26న మున్సిపల్ పాలకవర్గం పాలనాకాలం ముగుస్తుండటంతో వారి సేవలకు గుర్తింపు తెచ్చేందుకు ముమ్మరంగా శంకుస్థాపన కార్యక్రమాలు చేపడుతున్నామని, వారం రోజుల వ్యవధిలోనే కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో రూ.8.37కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. అంతర్గత రోడ్లు, డ్రైన్లు, వార్డు ప్రధాన రహదారులు, కమ్యూనిటీ హాళ్లు, అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు, ఎంపవర్మెంట్ సెంటర్లు, కమ్యూనిటీ హాళ్లు నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పట్టణంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిస్కారం చూపేందుకు, ప్రధాన రహాదారిలో పార్కింగ్ స్థలాల, సెంట్రల్ లైటింగ్, సిసి కెమెరాల ఏర్పాటపై చర్యలు చేపట్టామని, త్వరలో నగరంగా ఆవిష్కరించబడుతున్న కొత్తగూడెంను అభివృద్ధి, సౌకర్యాల కల్పనలో ప్రధాన నగరాల సరసన చేరుస్తామన్నారు. శంకుస్థాపన పూర్తయిన అభివృద్ధి పనులను నాణ్యతగా చేపట్టేందుకు అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, ఎలాంటి అవినీతి జరిగిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, తహసీల్దార్ పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, డీఈ రవికుమార్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, బోయిన విజయకుమార్, అనిల్, పరమేష్ యాదవ్, లక్ష్మణ్, నేరెళ్ల సమైక్య, కోలాపూరి ధర్మరాజు, కె సుజాత, భీమా శ్రీవల్లి, బండి నర్సింహారావు, దుర్గ, భూక్యా శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, జి వీరాస్వామి, కందుల భాస్కర్, మునిగడప వెంకటేశ్వర్ రావు, పిడుగు శ్రీనివాస్, ముడెత్తుల శ్రీనివాస్, విజయ్, పద్మ, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, యూసుఫ్, ఫహీమ్, సుధాకర్, జహీర్, వుల్లోజు వెంకట్, పాటి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పాడి గేదెలు మృత్యువాత.



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 20 (అక్షరంన్యూస్)**
బోనకల్: మండల కేంద్రమైన బోనకల్ గ్రామానికి చెందిన బానోతు వసంతకు చెందిన రెండు పాడి గేదెలు మృత్యువాత పడ్డాయి. పాడి రైతు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం గేదెలకు పాలు పితికిన పిదప కుడితి నీళ్లు తాగిన తర్వాత రంకెలు వేస్తూ 15 నిమిషాల లోపు కుప్పకూలి మృత్యువాత పడ్డాయి. పాడి గేదెల విలువ సుమారు రెండు లక్షల రూపాయలు ఉంటుందని అవే తమకు జీవనాధారం అని రైతు కుటుంబం కన్నీరు మున్నేరుగా విలపించారు. అర్ధాంతరంగా జరిగిన ఈ సంఘటన పట్ల పాడి రైతుకు తగిన న్యాయం చేయాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్ మండల ప్రజావాణిలో అధికారులకు వినతి పత్రం అందించారు. ప్రభుత్వం ఆదుకొని సాయం చేయాలని కోరారు.

## రఘునాథపల్లి మండలం గ్రామసభల షెడ్యూలు




**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షర%శీ% న్యూస్) జనవరి 20:**
మండలంలోని 36 గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఇందిరమ్మ ఇళ్లు, తెల్లరేషన్ కార్డు లబ్దిదారుల ఎంపిక కోసం ఈ నెల 21 నుండి 24 వరకు ఆయా గ్రామాలలో నిర్వహించే గ్రామ సభల షెడ్యూల్ ను ఎంపిడివో గార్లపాటి శ్రీనివాసులు సోమవారం తెలిపారు. ఈ నెల 21న ఆంధ్రతండా, పతేషాపూర్, ఎల్లారెడ్డిగూడెం, పడమటిగూడెం, మంగలిబండ తండ, వేపలగడ్డతండా, కుసుంబాయి తండా, పొట్టిగుబ్బడితండా, సోమయ్య కు %శీ%టతండా, గోవర్ధనగిరి, రామన్నగూడెం, కన్నాయిపల్లి జీపీలలో, 22న శివాజీనగర్, కోడూరు, కోమల్ల, కుర్చపల్లి, ఇబ్రహీం పూర్, లక్ష్మితండా, రామరాయనిబంగ్లా, గిద్దబండతండా, అయ్యవారిగూడెం, శ్రీమన్నారయణపురం. జాఫరగూడెం 23న భాం జీపేట, కాల్వలపల్లి, మల్లంపల్లి, గబ్బెట, మాదారం, రఘునాథపల్లి, ఆశ్వరావుపల్లి 24న వెల్లి. ఖిలాషాపూర్, నిడిగొండ, మేకలగట్టు, కంచనపల్లి, దాసన్నగూడెం గ్రామాలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో తెలిపారు

## రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో ప్రతిభ కనబర్చిన కోమల్ల యువకుడు



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జనవరి 20:**
కరీంనగర్ లో జరిగిన రాష్ట్ర స్థాయి 46వ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలలో మండలంలోని కోమల్ల గ్రామానికి చెందిన తాటికొండ వేణు యాదవ్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చడంతో జట్టుకు ద్వితీయ స్థానం లబించింది. దీంతో వేణు యాదవ్ ను గ్రామస్థులు అభినందించారు.

## సుల్తానాబాద్ గ్రంథాలయానికి మహర్దశ.



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), జనవరి 20, అక్షరం న్యూస్.**
సుల్తానాబాద్ గ్రంథాలయానికి మహర్దశ రాబోతుంది. సోమవారం గ్రంధాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ పరిశీలించారు. సుల్తానాబాద్ గ్రంథాలయానికి నిధులు కేటాయించి గ్రంథాలయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో సీసీ కెమెరాల ఏర్పాటు, ఇంటర్నెట్ సౌకర్యం, స్త్రీ పురుషులకు వేరువేరు రీడింగ్ రూములు, నూతన ఫర్నిచర్ తో పాటు గ్రంథాలయ ఆవరణలో ముందు భాగంలో రేకుల షెడ్డు నిర్మాణం తదితర వాటిని ఏర్పాటు చేసేందుకు సంబంధిత వారిని పిలిచి పనులు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రంథాలయాల్లో విజ్ఞాన బుక్ లతోపాటు గ్రూప్స్ కు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉంచడం జరిగిందని గౌడ్ తెలిపారు. నిరుద్యోగులు,యువకులు ప్రతి ఒక్కరు గ్రంథాలయాన్ని సందర్శించి వాటిని వినియోగించుకోవాలని చైర్మన్ సూచించారు. తన వెంట కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కెసిఆర్ కేటీఆర్ ను కలిసి కూతురు వివాహానికి ఆహ్వాన పత్రిక ఇచ్చిన కౌశిక హరి





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కార్మిక సంఘాల నేత కౌశిక హరి ఫిబ్రవరి 3వ తేదీన తన కూతురి వివాహ మహోత్సవానికి రావాలని తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావును ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో కలిసి శుభలేఖ అందజేసి ఆశీర్వాదం తీసుకున్న కుటుంబ సభ్యులు అలాగే హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ని తన కుటుంబ సభ్యులతో కలిసి తన కూతురు వివాహానికి హాజరుకావాలని కోరారు. వారితో వారి సతీమణి 22వ డివిజన్ కార్పొరేటర్ కౌశిక లత మరియు కుటుంబ సభ్యులు ఉన్నారు

## మానస వికలాంగులకు అన్నదానం చేసిన దంపతులు.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) జనవరి 20, అక్షరం న్యూస్.**
సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో సోమవారం వనజ - వెంకటరమణ దంపతులు అన్నదానం చేశారు. సుల్తానాబాద్ లోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలోనీ వికలాంగులకు అన్నదానం చేశారు.వెంకటరమణ వనజా దంపతుల కుమార్తె స్రవంతి నాగేంద్రబాబుల వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని మానసిక వికలాంగులకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. ఇలా ప్రతి ఒక్కరు తమ పెళ్లిరోజు, పుట్టినరోజు సందర్భాలను పురస్కరించుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు అయిన శ్రీరంగం నల్లాన్ చక్రవర్తుల వనజ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి. పట్టణ శాఖ అధ్యక్షులు కూకట్ల నాగరాజు కందునూరి కుమార్, భాగ్యలక్ష్మి, సదయ్య సతీష్ శ్రీను, గజ బింకర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్య జీవితంలో క్రీడలు ఒక భాగం కావాలి.

### ఎమ్మెల్యే విజయ రమణారావు.



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), జనవరి 20, అక్షరం న్యూస్.**
సుల్తానాబాద్ పట్టణంలోని దర్గా వీధిలో షేక్ చాంద్ పాషా స్మారకార్థం ఆయన సోదరుడు షేక్ బాబర్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన మండల స్థాయి షటిల్ టోర్నమెంట్స్ ఆదివారం రాత్రి ముగిసాయి. ఇందులో విజేతలైన జట్టులకు బహుమతులను అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ,దేహ దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి, క్రమశిక్షణకు క్రీడలు దోహదపడతాయని చెప్పారు. షేక్ చాంద్ పాషా స్మారకార్థం ఆయన సోదరుడు షేక్ బాబర్ క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలకు తనవంతు ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందన్నారు. ఈ టోర్నమెంట్స్ లో విన్నర్ గా నిలిచిన గర్రెపల్లి జట్టుకు రూ.4,016, రన్నర్ సుల్తానాబాద్ జట్టుకు రూ.2016, మూడవ బహుమతి సుల్తానాబాద్ జట్టుకు షీల్డ్ లు, బహుమతులు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, కౌన్సిలర్ నిషాద్ రఫీక్, సీనియర్ జర్నలిస్ట్ సామల హరికృష్ణ, డి.మధు, గోరే, పుచ్చు, సలీం, రఫీక్, అన్ను, కార్తీక్, నిర్వహణ కమిటీ ఇక్బాల్, నవీద్, అజ్జు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన నిరుపేద కుటుంబానికి 50 కిలోల బియ్యం వితరణ

**-ఉచితంగా అందజేసిన స్థానిక కౌన్సిలర్ కల్లూరి రాజు**

**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జనవరి 20 (అక్షరం న్యూస్):**
సిరిసిల్ల పట్టణ సుందరయ్యనగర్ లోని నిరుపేద కుటుంబానికి చెందిన మేర్గు వెంకటయ్య ఇటీవల మృతి చెందగా స్థానిక 36 వ వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు మానవత దృక్పథముతోని 50 కిలోల బియ్యం ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను మృతుని తమ్ముని కుమారుడైన మేర్గు చంద్రయ్య ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్, కొక్కుల నర్సయ్య, లింగంపెల్లి దేవయ్య, గోక లక్ష్మిరాజాం కోడూరి మల్లేశం, బింగి శ్రీధర్, బొల్లి అంబదాస్, సుందరయ్యనగర్ మరియు శేఖర్ యూత్ సభ్యులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## సంక్రాంతి సంబరాల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం..

**ఆటలు మానసిక వికాసం తో పాటు, ఆత్మవిశ్వాసాన్ని ఐక్యతను పెంపొందిస్తాయి.. బీపీ నాయక్**
**దేశానికి యువత వెన్నుముక, యువకులు సన్మార్గాన్ని ఎంచుకోవాలి..**
**కర్నాటి కోటి అళ్ళపాడు:**





**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 20 (అక్షరంన్యూస్)**
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి నందిని విక్రమార్కమల్లు ఆవిష్కరించిన పది మండలాల సంక్రాంత్రి సంబరాల ఆటల పోటీల చివరి రోజు బహుమతి ప్రధానోత్సవం లో పాల్గొని విజేతలకు మెమొంటోళ్లు, ప్రైజ్ మనీ లను కలకోట ప్యాక్స్ సొసైటీ చైర్మన్ కర్నాటి కోటి లతో కలిసి కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్ అందజేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా ఆళ్ళపాడు సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా ఉన్నారని నిర్వాహకులకు, కాంగ్రెస్ పార్టీ మండల బిసి సెల్ కన్వీనర్ కందుల పాపారావు లను అభినందించారు. గెలుపోటములు సహజ సాధారణమని, ఓటమిని ఒప్పుకొని దాని నుండి గెలుపుకు బాటలు వేయాలని తెలియజేస్తూ పోటీలో పాల్గొన్న
ప్రతి ఒక్కరికి శుభాభినందనలు అందజేశారు.
దేశానికి వెన్నుముక యువత, వారు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి. ఈ దేశ నిర్మాణంలో పాలుపంచుకుంటూ భవిష్యత్తుకు భరోసాగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో
గ్రామ పెద్దలు, మహిళలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్నసబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

### అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 20 అక్షరం న్యూస్**
ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాలు సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా తమ కాళ్ళ మీద తాము నిలబడేందుకు ప్రయత్నం చేయాలని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. సోమవారం స్వశక్తి మహిళలు ఏర్పాటు చేసుకున్న మొబైల్ ఫుడ్ కోర్ట్ ను పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ తో కలిసి సోమవారం సాయంత్రం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక వేత్తలుగా మహిళలు ఎదగడానికి ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలను అందిస్తుందని అన్నారు. రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ , జిల్లా మంత్రివర్యులు శ్రీధర్ బాబు , రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి సహకారంతో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని రామగుండం స్వశక్తి మహిళలు క్యాంటీన్లు , ఇతరత్రా స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకోవాలని అన్నారు. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ మెప్మా సహకారంతో రుణాలు పొంది స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకొని స్వశక్తి మహిళలు ఆర్థికంగా ఎదగాలని అన్నారు. మొబైల్ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన 22 వ డివిజన్ క్రషర్ నగర్ కు చెందిన సిరి చందన మహిళా పొదుపు సంఘం ( కల్ప వృక్షం మహిళా సమాఖ్య ) సభ్యురాళ్లను అభిన%శీ%దించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బాల రాజ్ కుమార్ , శంకర్ నాయక్ , నాయకులు పాతపెల్లి ఎల్లయ్య, నగర పాలక సంస్థ ఇ ఇ రామన్ , మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ లు , ఆర్ పిలు , సిరి చందన మహిళా పొదుపు సంఘం సభ్యురాళ్ళు లావణ్య , సంధ్యా రాణి , పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నూనె లతా మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ కూల్చివేతలను అడ్డుకుంటాం

## బాధితులకు అండగా నిలుస్తాం ... ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ

**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 20 (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి నేటికీ సంవత్సరం దాటినప్పటికీ ప్రజా పాలన అనే పేరుతో ఇచ్చిన హామీలను పక్కనపెట్టి ప్రజా సమస్యలను పక్కదారి పట్టించే పాలనగా మారింది సమస్యల పరిష్కారానికి బదులు సంచనాల కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమయం కేటాయిస్తుంది ఇవాళ రాష్ట్రంలో

ఏం జరుగుతుందో మనందరం చూస్తున్నాం. ప్రభుత్వం ప్రత్యర్థుల మీద విషం చిమ్ముతుంది. ప్రజల దృష్టి మరల్చడానికి ఒక డైవర్షన్ పాలిటిక్స్ కు ప్రయత్నం చేస్తూ హైడ్రా పేరుతో హైడ్రామా మూసీ నది ప్రక్షాళన అని పేద బలహీన వర్గాలు నివసిస్తున్న నిరుపేదల ఇండ్లను ఈరోజు ఉన్న ఫలంగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా కూలగొడుతున్నటువంటి పరిస్థితిని కూడా మనం చూస్తూ ఉన్నాం. అదే తరహాలో ఈరోజు ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 30 డివిజన్ సుందరయ్య నగర్ రోడ్డులో నివసిస్తున్నటువంటి పేదల ఇండ్లకు 80 అడుగులకు మార్కింగ్ చేసి ఉన్నపలంగా వాళ్ళని ఖాళీ చేయాలంటూ మీ ఇల్లులు కూలగొడతామంటూ వారిని భయభ్రాంతులకు గురి చేయటం జరుగుతుంది వాస్తవానికి ఆ రోడ్డు రద్దీగా ఉండేటువంటి రోడ్డు కాదు ఆ రోడ్ అటు సైడ్ మున్నేరు ప్రభావిత ప్రాంతం స్థానికులంతా అసలు మాకు ఈ 30 అడుగుల రోడ్డు సరిపోతుంది అంత పెద్ద రోడ్డు ఎందుకు అని చెప్పినా పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేస్తూ ఉన్నారు. గతంలో ఖమ్మం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన గౌరవ మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో మురికి కూపంగా ఉన్న ఈ ప్రాంతాన్ని వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసి ఆహ్లాదకరంగా పార్కులను తీర్చిదిద్ది ఒక మంచి వాతావరణాన్ని ఏర్పాటు చేశారు. మరి ఈరోజు ఈ విధంగా ఇండ్లకు మార్కింగ్ చేసి ఇండ్లని కూలగొట్టాలని చూస్తున్న ఈ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, వారి కార్పొరేటర్ల తో కలిసి పువ్వాడ అజయ్ కుమార్ గారి సూచనల మేరకు ఆ ప్రాంతానికి వెళ్లి బాధితులతో చర్చించి అనంతరం మీడియాతో మాట్లాడారు.మీరు భయపడాల్సిన అవసరం లేదని మీకు బీఆర్ఎస్ పార్టీ అండగా



ఉంటుందని మీ ఇండ్ల జోలికి వస్తే మేమే ముందు నిలబడతాం ఈ విషయంపై కచ్చితంగా కౌన్సిల్ సమావేశంలో చర్చిస్తాం మీ ఇల్లులు పోకుండా మేము అడ్డుగా నిలబడతామని వారికి ధైర్యాన్ని చెప్పి, మంత్రి తుమ్మల నాగేశ్వరావు ని తక్షణమే ఈ చర్య పై మీరు క్షుణ్ణంగా పరిశీలించి ఈ రోడ్డు సమస్యని అధికారులతో చర్చించి ఈ పేదల ఇల్లు పోకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ముక్కల కమల, మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ షేక్ మక్బుల్, కార్పొరేటర్లు రుద్రగాని శ్రీదేవి ఉపేందర్, తోట ఉమారాణి వీరభద్రం, పసుమర్తి రామ్మోహన్, బుడిగం శ్రీనివాస్, మాటేటి అరుణ నాగేశ్వరరావు, మోతారపు శ్రావణి సుధాకర్, కూరాకుల వల్ల రాజు, డోన్ వాన్ సరస్వతి రవి, పల్లా రోసిలీనా, పగడాల శ్రీవిద్య, దాదే అమృత, యూత్ నాయకులు మాటేటి కిరణ్ ముక్కాల రాజేష్ స్థానిక నాయకులు బైరుమల్లు మధు, ధారావతు నరేష్, కందుల నాగరాజు, రాధా, నాగేందర్ బాబు, గోపి, సతీషు, ఎర్ర వెంకటేష్, గోపాల్, క్రాంతి, అజయ్, నవీన్, నరేష్, సుంకరి చంద్రశేఖర్, బ్రహ్మాజీ, తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా కే బోలో కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనండి

## జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్

**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 20 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవ భవన్ లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో యంగ్ ఇండియా కే బోలో సీజన్-5 కార్యక్రమంపై పత్రికా సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం నౌకరి దో - నిషా నహీ అనే ప్రధాన నినాదంతో దేశ వ్యాప్తంగా నివసిస్తున్నట్లు తెలిపారు, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న యువత వ్యతిరేక విధానాలను ఎండగట్టాలనే ప్రధాన ఉద్దేశ్యంతో బిజెపి పార్టీ 2014 లో దేశంలో అధికారంలోకి వచ్చేందుకు చేసిన ప్రధాన వాగ్దానం ప్రతి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలులి అనే హామీ, కానీ నేటి వరకు ఎలాంటి నరేంద్ర మోడీ, కేంద్ర ప్రభుత్వం ఈ హామీ అమలు చేయడంలో విఫలం చెందారు,దేశానికి వెన్నుముక అయినటువంటి యువత నేడు ఉద్యోగ,ఉపాధి కల్పన లేక మత్తు భారిన పడుతున్నారు అని అన్నారు. మత్తు బారిన పడిన యువత నేరాలకు పాల్పడి దేశంలో 60% యువకులు వివిధ కేసులలో కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడుతున్నారు, వీటన్నిటిని బీజేపీ ప్రభుత్వానికి వ్యవహరిస్తున్న యువజన వ్యతిరేక విధానాలే కారణం అని పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో పాల్గొనే వారు %ఒఓఫ్త్ర ౫జ-ూజూజూ% లో యంగ్ ఇండియా కి బోలో సీజన్-5లి లో తమ యొక్క అభిప్రాయం 1 (ఒక) నిమిషం వీడియో రూపంలో చక్కగా వివరించాలి, ఆ వీడియోను %ఔత్స్త్ర ౫జ-ూజూజూ% లో అప్లోడ్ చేసిన తమ పేరు చిరునామా నమోదు చేసుకోవాలని తెలిపారు. తద్వారా మీ సందేశాన్ని పరిశీలించి బహుమతులతో పాటు యూత్ కాంగ్రెస్ స్పోక్స్ పర్సన్ గా నియమించడం జరుగుతుంది అని తెలిపారు.

ఈ యంగ్ ఇండియా కే బోలోలి కార్యక్రమం రాష్ట్ర స్థాయిలో, జాతియ స్థాయిలో ఎంపిక చేస్తారు అని అన్నారు, ఎవరైతే యువత సమస్యలు, కేంద్ర ప్రభుత్వం అవలంబించే యువజన వ్యతిరేక విధానాలపై చక్కటి సందేశం వీడియో రూపంలో తెలుపుతారో, వారికి రాష్ట్ర స్థాయిలో కాంపెటేషన్ కు ఆహ్వానం అందుతుంది అన్నారు, అలాగే రాష్ట్ర స్థాయిలో ఎంపికైన వారు జాతియ స్థాయిలో కాంపెటేషన్ ఎంపిక చేస్తారు అని అన్నారు.

రాష్ట్ర స్థాయిలో బహుమతులు...



మొదటి బహుమతి- 10,000
రెండవ బహుమతి - 7500
మూడవ బహుమతి -5000
(మహిళలకు ప్రత్యేక బహుమతి)-7500

జాతీయ స్థాయిలో బహుమతులు..
మొదటి బహుమతి -50,000
రెండవ బహుమతి -40,000
మూడవ బహుమతి -25,000
నాల్గవ స్థానంలో (మహిళలకు ప్రత్యేక బహుమతి) -40,000

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బెజ్జం గంగాధర్, జిల్లా జనరల్ సెక్రటరీ- క్రాంతి కుమార్,నెల్లూరి ఉపేందర్, ఖమ్మం నగర అధ్యక్షుడు- చిలుకపల్లి శ్రావన్ కుమార్, పాలేరు నియోజకవర్గ అధ్యక్షుడు- బానోత్ కిరణ్, వైరా నియోజకవర్గ అధ్యక్షుడు- గరిడేపల్లి కిషోర్
ఖమ్మం నగర ఉపాధ్యక్షుడు- అందే సైదన్ రావు
పాలేరు నియోజకవర్గ జనరల్ సెక్రటరీ- గుగులోత్ సురేష్ ,నేలకొండపల్లి మండల ఉపాధ్యక్షుడు- కోటేష్ రఘునాథపాలెం మండల అధ్యక్షుడు - ఈశ్వర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# మారెడ్డి వెంకట నర్సయ్యకు ఘన నివాళులు..



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 20 (అక్షరంన్యూస్)**

ఖమ్మం నగరం, బ్యాంక్ కాలనీ వాస్తవ్యులు, బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, మాజీ ఎంపీ, నామ నాగేశ్వరరావు మేనమామ మారెడ్డి వెంకట నర్సయ్య ఇటీవల మరణించిన విషయం విధితమే కాగా ఆయన దశ దిన కర్మ సోమవారం ఖమ్మం లోని ఒక ప్రైవేట్ గార్డెన్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ పార్టీల నాయకులు తో పాటు వారి కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు. మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఆయన సతీమణి చిన్నమ్మ, వారి కుమారుడు భవ్యతేజ, నామ సోదరుడు నామ రామారావు వారి కుమారుడు సాయిరాం, సోదరులు సీతయ్య వారి కుమారుడు తరుణ్, కృష్ణయ్య, సోదరిమణులు ధనమ్మ వారి కుమారుడు శ్రీను,రవి మరో సోదరి తులసమ్మ వారి కుటుంబ సభ్యులుతో పాటు వెంకట నర్సయ్య ముగ్గురు కుమారులు... మారెడ్డి సీతారామయ్య, నాగేశ్వరరావులు వెంకట నర్సయ్య చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.

నివాళులు అర్పించిన వారిలో సినీ నటుడు తొట్టెంపూడి వేణు, ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు తాత మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు, కొండబాల కోటేశ్వరరావు, మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, నల్లమల వేంకటేశ్వరరావు, మాజీ మహిళా కార్పొరేషన్ చైర్మన్ మద్దినేని బేబీ స్వర్ణకుమారి, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల్ శ్రీను, డిసిసిబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, బిఆర్ఎస్ జిల్లా నాయకులు బొమ్మెర రామ్మూర్తి, తాళ్లూరి జీవన్ కుమార్, ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, కార్పోరేటర్లు కర్నాటి కృష్ణ, దండా జ్యోతి రెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కల్లూరు మాజీ జడ్పీటీసీ కట్టా అజయ్, ఎన్ రవి, మధిర బిఆర్ఎస్ నాయకులు మొండితోక జయకర్, కొఠారి రాఘవరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, బిక్కి కృష్ణప్రసాద్, రంగిశెట్టి కోటేశ్వరరావు, బిఆర్ఎస్ చింతకాని మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, చింతకాని మండల మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు, వంకాయలపాటి లచ్చయ్య, మంకెన రమేష్, బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, అశ్వారావుపేట మండలం నుండి కాసాని చంద్రమోహన్, మట్టూరి మోహన్, మాజీ ఎంపీపీ జల్లెపల్లి శ్రీరామ్ మూర్తి, చంద్రుగొండ మండలం నుండి సూర వెంకటేశ్వరరావు, వంకాయలపాటి బాబురావు, భూపతి రమేష్,



కళ్లెం వెంకటేశ్వర్లు, ముదిగొండ మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మోరంపూడి ప్రసాద్ రావు, గోడ్డేటి మాధవరావు, తన్నీరు రవి, బత్తుల శ్రీను,చుంచు విజయ్, టిడిపి నాయకులు కొండబాల కరుణాకర్, పాలడుగు కృష్ణ ప్రసాద్, నాగార్జునపు శ్రీను, మల్లెం పాటి అప్పారావు, కర్నాటి అశ్వినీ, నలమల రంజిత్, రాజేశ్వరి, మోతుకూరి శ్రీను, సామినేని సతీష్, శేషగిరిరావు, వాకదాని కోటేశ్వరరావు, బిఆర్ఎస్ యువజన నాయకులు చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, షారుక్, సాయి తదితరులు పాల్గొన్నారు.



## నేడు, రేపు రేషన్ కార్డు ల కొరకు వార్డు సభల నిర్వహణ

**చొప్పదండి/ కరీంనగర్, జనవరి 20 (అక్షరం న్యూస్ )**

రేషన్ కార్డులు లేని కుటుంబాల కి నూతన రేషన్ కార్డుల జారీకి సంబంధించి చొప్పదండి పురపాలక సంఘము పరిధిలోని 14 వార్డుల్లో వార్డు సభలు నేడు, రేపు అనగా జనవరి 21, 22 తేదీలలో వార్డు సభలు నిర్వహించబడును. ఈయొక్క వార్డు సభలలో ప్రతీ వార్డు కి ఒక కోఆర్డినేటర్ అధికారి, ఆ అధికారి కింద ఇద్దరు సపోర్టింగ్ స్టాఫ్, వీరిని సూపవైజ్ చేసేందుకు సూపర్ వైజర్ అధికారి ఉంటారని మున్సిపల్ అధికారులు తెలిపారు. కావున చొప్పదండి పట్టణం లోని 14 వార్డు ప్రజలు ఈయొక్క వార్డు సభలో పాల్గొనగలరని, అదేవిదంగా ఈయొక్క వార్డు సభలలోనే రేషన్ కార్డుల అర్హుల జాభితా ను ప్రజల సమక్షంలోనే అర్హుల జాభితాను ప్రకటిస్తారని మున్సిపల్ అధికారులు తెలిపారు.
ఈయొక్క వార్డు సభల నిర్వహణ గూర్చి సోమవారం రోజున చొప్పదండి మున్సిపల్ కార్యాలయం లో అధికారుల సమావేశం నిర్వహించారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు.

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**పథకాల లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ.**
**అర్హులెవరు ఆందోళన పడవద్దు..**

సర్వే ప్రక్రియను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..







**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 20 (అక్షరంన్యూస్)**

అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్, స్థానిక 11వ డివిజన్ కవిరాజ్ నగర్, ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామంలో కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు కోసం సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న తీరును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంబిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. తప్పిదాలకు తావు లేకుండా ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సర్వే లో తీసుకుంటున్న సమాచారం, వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఇందిరమ్మ ఇంటికి సంబంధించి దరఖాస్తుదారుల వివరాలు పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లకు ప్రత్యేక యాప్ ద్వారా పూర్తి పారదర్శకంగా సర్వే ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. మొదటి విడతగా ఇంటి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయనున్నట్లు, విడతలుగా అర్హులైన ప్రతిఒక్కరికి స్థలం తో పాటు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు.రైతు భరోసా కింద సాగుకు యోగ్యం కాని భూములను అత్యంత జాగ్రత్తగా గుర్తించాలని, అర్హుల ఎంపిక చాలా ముఖ్యమన్నారు. వివిధ శాఖల ద్వారా, గ్రామ పంచాయతీల ద్వారా ఇచ్చిన మైనింగ్ లీజులు, లే అవుట్ అనుమతులు, ఇటుకబట్టీల, మట్టి తోలకం, నాలా కన్వర్షన్ తదితర అనుమతుల క్రాస్ చెక్ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో వెళ్లి సేకరించిన ప్రతి విషయాన్ని స్పష్టంగా నమోదు చేయాలన్నారు. భూముల స్థితిని బట్టి రైతులకు ఇబ్బంది లేకుండా సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలను అధికారులు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. సాగుకు యోగ్యం కాని భూములకు రైతు భరోసా వర్తించదని తెలిపారుపథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన అందరికి రేషన్ కార్డు అందజేయడం జరుగుతుందని తెలిపారు. జాబితాలో తమ పేరు లేదని, తమ వద్దకు సర్వే కు రాలేదని ఆందోళన వద్దని, ఇటువంటి వారు గ్రామ/వార్డు సభల్లో, ఎంపిడివో, తహాశీల్దార్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తు చేయాలని ఆయన అన్నారు. ఇట్టి దరఖాస్తుల పరిశీలన చేసి, అర్హులకు లబ్ది చేకూర్చడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ కోరారు. గ్రామ సభల్లో సర్వే ప్రకారం లబ్ధిదారుల ప్రాథమిక జాబితా ప్రదర్శించడం జరుగుతుందని, అభ్యంతరాల స్వీకరణ, మిస్ అయిన వారి నుండి దరఖాస్తుల స్వీకరణ చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, వార్డ్ ఆఫీసర్ అర్చన, అధికారులు, తదితరులు ఉన్నారు.

## నిందితునికి రెండేళ్ల జైలు శిక్ష విధించిన భద్రాద్రి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్.

భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం లీగల్ /జనవరి 20/ అక్షరం న్యూస్ - నిందితునికి రెండు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలలోకి వెళితే 2017 ఏప్రిల్ ఒకటిన బ%శీ%దగిరి నగర్ చెందిన పూణేం పాపారావు తన కుమారుడు మరియు అతని స్నేహితుడు లోడిగె బుచ్చి రాములు వెంకటాపురంలో పెళ్లి ఉన్నదని ఇద్దరు మోటార్ సైకిల్ పై వెళుతుండగా కరకగూడెం మండలం మద్దెలగూడెం రేగళ్ల మధ్యలో గ్రామాల మధ్య మోటార్ సైకిల్ నుండి పడ్డారనుకొని తన కుమారుడు సురేష్ కు బలమైన గాయంలై అక్కడికక్కడే మరణించాడని బండి నడుపుతున్న లోగిడి బుచ్చిరాములకు బలమైన దెబ్బలు తగిలినవని ట్రాక్టర్ పై వెళ్తున్న వాళ్ళు 108 వాహనం నాకు ఫోన్ చేయగా భద్రాచలం హాస్పిటల్ లో జాయిన్ చేశారని, తన కుమారుడు సురేష్ మరణ%శీ% అనుమానం ఉన్నదని 2017 ఏప్రిల్ 2న కరకగూడెం పి. ఎస్. అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ ఈ. రాజ్ కుమార్ కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని, దర్యాప్తులో భాగంగా అదే గ్రామం బందగిరి నగర్ కు చెందిన నూపురామ,నూప సతీష్ లు గాయపరిచగా పూనం సురేష్ చనిపోయాడని కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్ట్ లో 11 మంది సాక్షులను విచారించారు. కేసు విచారణలో మొదటి నిందితుడు నూప రామ్ చనిపోయాడని అతనిపై కేసును కొట్టివేశారు. మృతుడి పీక పిసికి చనిపోయాడని పోస్టుమార్టం లో ఉన్నప్పటికిని ఈ నిందితునిపై హత్యా నేరం రుజువు కానందున, ఈ నిందితుడు గాయాలు కలుగజేసిన నేరము రుజువు అయినందున అతనికి ,రెండు సంవత్సరముల కారాగారా శిక్ష, 500 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. వి. డి .లక్ష్మి ప్రాసిక్యూషన్ నిర్వహించగా, జిల్లా కోర్టు నోడల్ ఆఫీసర్ జి. ప్రవీణ్, లైజాన్ ఆఫీసర్ ఎన్.వీరబాబు, కోర్టు పిసి. ( కోర్టు డ్యూటీ ఆఫీసర్ ) మాలోత్ ఈశ్వర్ లు సహకరించారు.



# విజయాల సారథి అక్షరం తెలుగు దినపత్రిక

- ప్రభుత్వానికి, ప్రజలకు వారిధిగా కథనాలు
- పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు కొలిపాక శ్రీనివాస్, కొలిపాక సంధ్య చిరంజీవి
- ఘనంగా అక్షరం పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**పెద్దపల్లి టౌన్ జనవరి 20 అక్షరం న్యూస్**

సమాజంలోని అక్రమాలపై అక్షరాలను సంధిస్తూ విజయాల వెలుగు అందిస్తున్న అక్షరం దినపత్రిక మరింత దూసుకపోవాలని పెద్దపల్లి మున్సిపల్ 17 18వ వార్డ్ కౌన్సిలర్లు కొలిపాక శ్రీనివాస్, కొలిపాక సంధ్య చిరంజీవి అన్నారు సోమవారం రోజున వారి ఆఫీస్ ప్రాంగణంలో అక్షరం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను కౌన్సిలర్లు మరియు స్టాఫ్ రిపోర్టర్ దొమ్మటి రాజేష్ టౌన్ రిపోర్టర్ నూనె శ్రీనివాస్ సమక్షంలో వారి నేతలతో కలిసి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా అక్షరం పత్రిక అందరి అభిమానంను చూరగొంటు ందన్నారు పత్రికల విలువలు పాటిస్తూ సమాజంలో జరుగుతున్న మంచి చెడులను ప్రజలకు వివరిస్తూ సారథిగా నిలుస్తోందన్నారు సమాజంలోని అక్రమాలు అవినీతిపై పోరాటం చేస్తూ అక్షరం పత్రిక విజయాలను సాధిస్తోందని అన్నారు మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు వెబ్ న్యూస్ పత్రికను కూడా అందుబాటులోకి తీసుకరావడం అభినందనీ యమన్నారు అక్షరం తెలుగు దినపత్రిక యజమాన్యంకు సిబ్బందికి జర్నలిస్టులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో



కౌన్సిలర్లు కొలిపాక శ్రీనివాస్ కొలిపాక చిరంజీవి, అక్షరం స్టాఫ్ రిపోర్టర్ దొమ్మటి రాజేష్ టౌన్ రిపోర్టర్ శ్రీనివాస్ కళ్యాణ్ పాల్గొన్నారు

## వేల గొంతులు - లక్ష డప్పులు దండోర సాంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతంకై

# మాదిగ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 20 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

మాదిగ ఐక్య వేదిక, మాదిగ మిత్ర మండలి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు భుషిపాక సంతోష్ మహారాజ్ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీన పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో జరిగే మంద కృష్ణ మాదిగ సభా కార్యక్రమాల విజయవంతం కోసం, సోమవారం గోదావరిఖని పట్టణంలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు కాసిపేట,లింగయ్య మాదిగమిత్ర మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి పాపయ్య, హాజరై కార్యక్రమాన్ని నిర్వహించారు. మాదిగ ఉపకులాలు మాదిగ సంఘాలు వివిధ రాజకీయ పార్టీలో ఉన్న మాదిగ నాయకులు మరియు మున్సిపల్ కార్మిక నాయకులు సింగరేణి కార్మిక నాయకులు, ఎమ్మార్పీఎస్ రామగుండం ఇన్చార్జి రేణిగుంట్ల సాగర్, హాజరు కావడం జరిగింది ఈ సమావేశంలో అందరి సమక్షంలో రామగుండం నియోజకవర్గం మాదిగ ఐక్య వేదిక కన్వీనర్ గా మాజీ ఎమ్మెల్యే కాజీపేట లింగన్న ని, కో-కన్వీనర్ గా మాదిగమిత్ర మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి పాపయ్య ని మరియు 25 మంది సభ్యులతో కమిటీ ఎన్నుకున్నారు. ఫిబ్రవరి 7 న హైదరాబాదులో వేయి గొంతులో లక్ష డప్పుల కార్యక్రమం నియోజవర్గ స్థాయి మరియు మాదిగ బస్తీర్ల ప్రచారం చేస్తూ, ఊరు ఊరుల గ్రామ గ్రామాన తిరుగుతూ కవులు కళాకారులు మమేకం చేసి పెద్ద ఎత్తున కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని నిర్ణయించారు ఈ కార్యక్రమానికి ట్రేడ్ యూనియన్ నాయకులు మద్దతుగా వచ్చారు వివిధ గ్రామాల నుంచి మాదిగ మాదిగ ఉపకుల కుల బంధువులు హాజరైనారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కవంపల్లి స్వామి వడ్డేపల్లి శంకర్, పర్లపెల్లి రవి, కార్పొరేటర్ పాముకుట్ల భాస్కర్, సిఐటియు యాకన్న దాసరి ఎల్లన్న, తడగొండ నరసయ్య, ఇదినూరు పర్వతాలు, ఇదినూరు నర్సింగ్, కార్పొరేటర్ కాలువల సంజీవ్ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు మైస రాజేష్, బొంకురి మధు, ఖాంపెల్లి సతీష్, బిజెపి యువ నాయకుడు మచ్చ విశ్వాస్ మాదిగ హక్కుల దండోరా వద్లురి శ్రీనివాస్, కొట్టపెల్లి దుర్గ ప్రసాద్, ఎమ్మార్పీఎస్ నాయకులు పల్లె బాబు, కన్నూరి ధర్మేందర్, ప్రభాకర్,రాసపల్లి రవి, కుమార్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు చిలక శంకర్, సిపిఐ నాయకులు శనిగారపు చంద్రశేఖర్, రేణిగుంట్ల ప్రీతం, ఎలుక పెల్లి సురేష్, అడ్వకేట్ ఇరువురాళ్ల సంతోష్, కనుకుంట్ల సమ్మయ్య, దళిత సంఘం నాయకులు కలవల మహేందర్, మచ్చ విశ్వాస్, డాక్టర్ అసంపల్లి ఆనంద్ బాబు, మామిడిపల్లి శ్రీనివాస్,ముత్యాల సర్పంచి లావణ్య నాగరాజు, అల్లి గణేష్,, ఎస్సీఆర్పిఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు నిర్మల, అజయ్, కుక్క గంగా ప్రసాద్, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన వివిధ ప్రాంతాల నుండి పార్టీలకు రాజకీయాలకు కార్మిక సంఘాలకు దళిత సంఘాలకు అతీతంగా పాల్గొన్నారు.

# ప్రతి అక్షరం ప్రజల పక్షం..

## “అక్షరం” దినపత్రిక సొంతం

**-పెద్దపల్లి జిల్లా రవాణా శాఖ అధికారి పి రంగారావు**

**-అక్షరం దినపత్రిక 2025 క్యాలెండర్ ఆవిష్కరణ ఆవిష్కరణ**



**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 20 అక్షరం న్యూస్**

ప్రతి అక్షరం ప్రజా సమస్యలపై సంధిస్తూ అక్షరం దినపత్రిక ప్రజల పక్షం వహిస్తుందని పెద్దపల్లి జిల్లా రవాణా శాఖ అధికారి పుస్కూర్ రంగారావు పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో అక్షరం దినపత్రిక రూపొందించిన 2025 ఆంగ్ల సంవత్సరం క్యాలెండర్ ను డి టి ఓ సుమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరచూ సరికొత్త వార్త కథనాలతో ప్రజా సమస్యలను ప్రతిబింబించడంలో అక్షరం దినపత్రిక ముందుంటుందన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై వార్త కథనాలు అందిస్తున్న అక్షరం దినపత్రిక ప్రజల గొంతుకగా మారి తన వంతు పాత్ర సమర్థవంతంగా నిర్వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజా చైతన్యం చేయడంలో అక్షరం దినపత్రిక ఎప్పుడు ముందుంటుంది అన్నారు. నిజాయితీ నిబద్ధతతో పనిచేసే అధికారులు ప్రజాప్రతిద్యుల పై ప్రత్యేక కథనాలు అందిస్తూ ప్రోత్సాహకంగా నిలుస్తుందని జెడ్పీ చైర్మన్ ప్రశంసించారు. అలాగే అవినీతి అక్రమాలపై సమర శంఖం పోలీసు అక్షరం పత్రిక తన ప్రత్యేకతను చాటుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు జి. శివ స్వప్న, వంశీ, నిఖిల్, పెద్దపల్లి అక్షరం ప్రతినిధ దొమ్మటి రాజేష్ పాల్గొన్నారు.

## దొడ్డ ఆంజనేయులు సన్మానించిన దుర్గ నగర్ కాలనీ వాసులు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని దుర్గా నగర్ లో జార?ండ్ రాష్ట్ర దుమ్కా డిస్ట్రిక్ట్ కలెక్టర్ దొడ్డ ఆంజనేయులు గోదావరిఖనిలోని దుర్గా నగర్ వారి బంధువుల ఇంటికి వచ్చిన సందర్భంగా దుర్గ నగర్ కాలనీలోని సోమవారం కాలనీ అధ్యక్షులు తూముల రాజేశ్వర్ రావు ప్రధాన కార్యదర్శి జక్కుల నారాయణ ఆధ్వర్యంలోదొడ్డ ఆంజనేయులు కి కాలనీవాసులు శాలువా బొకేతో ఘనంగా సన్మానించారు. అనంతరం కలెక్టర్ తో మాట్లాడుతూ ఈ కాలనీలోని అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఇంకా ఈ కాలనీ కోసం అభివృద్ధి కార్యక్రమాల గురించి కొన్ని సూచనలు సలహాలు కాలనీవాసులకు కలెక్టర్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో అధ్యక్షులు అమరేందర్, శ్రీ ఆంజనేయులు, స్వామి గౌడ్, దేవేందర్ రెడ్డి, శంకర్, బుచ్చి రెడ్డి, కంది రవీందర్ రెడ్డి, దామోదరాచార్యులు, కొల్లూరి శ్రీనివాస్, రెడ్డి రవీందర్ రెడ్డి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకల నిర్వహణకు పాఠశాలల

# యాజమాన్యాలతో సింగరేణి సమావేశం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఆర్.జి 1 ఏరియా లో నిర్వహించు “గణతంత్ర దినోత్సవ వేడుకలను” పురస్కరించుకొని జియం కార్యలయ సమావేశ హాలు నందు సోమవారం పరేడ్ మరియు సాంస్కృతిక కార్యక్రమముల నిర్వహణకు సంబందించి పాఠశాలల ప్రిన్స్ ఫాల్స్ తో సమీక్షా సమావేశం నిర్వహించారు. తేది. 26.01.2025 న ఉదయం స్థానిక జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం నందు “గణతంత్ర దినోత్సవ వేడుకలను” ఘనంగా నిర్వహించబడునని. కావున ఇట్టి కార్యక్రమంలో దేశ భక్తి ఉట్టి పడేవిధంగా స్కూల్ విద్యార్థులచే నృత్య కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. ప్రతి ఒక్కరు ఇట్టి కార్యక్రమంను హాజరు అయి విజయవంతం చేయలని తెలిపారు. ఇట్టి మీటింగ్ లో పారిశ్రామిక ప్రాంత పాటశాలలు సింగరేణి స్కూల్, శ్రీరామ విద్యా నికేతన్, గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్, సెంట్ పాల్ స్కూల్, ఎస్.వి. కాన్సెప్ట్ హై స్కూల్, బ్రిలియేంట్ గ్రామర్ స్కూల్, సేక్రాడ్ హార్ట్స్ స్కూల్, ఉషోదయ స్కూల్, సరస్వతి శిశు మందిర్ స్కూల్, ఇండో అమెరికన్ స్కూల్ ల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పర్సనల్ డీజీఎం డి.కిరణ్ బాబు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్, హనుమంత రావు, కో-ఆర్డినేటర్లు మేడి తిరుపతి, నగునూరి రవి కుమార్ పాల్గొన్నారు .

## పాత పనివేళలను ఎన్టీపీసీ యాజమాన్యం కొనసాగించాలి

**టి యు సి ఐ తెలంగాణ రాష్ట్ర నాయకులు తోకల రమేష్**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని కార్యాలయంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ పెద్దపెల్లి జిల్లా ముఖ్య కార్య కర్తల సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్ హాజరై మాట్లాడుతూలి మోడీ ప్రభుత్వం పోరాడి సాధించుకున్న హక్కులపై దాడిని కొనసాగిస్తున్నది 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి నిర్బంధంగా అమలకు పూనుకుంటున్నది. కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా కార్మిక చట్టాలను రూపొందించి కార్మిక వర్గాన్ని బానిసలుగా తయారు చేసేందుకు కుటీల ప్రయత్నాలను కొనసాగిస్తున్నది. ఈ విధానాలను కార్మిక వర్గం ప్రకటించకపోతే పెను ప్రమాదం తప్పదు. కార్మిక వర్గం ఐక్యంగా లేబర్ చట్టాలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉన్నది. ఎన్టీపీసీ యాజమాన్యం దొడ్డి దారిన నూతన కార్మిక చట్టాలను అమలు చేసేందుకు తెగ ఉత్సాహాన్ని చూపుతున్నది. కార్మికుల పని వేళలను మార్చాలని కాంట్రాక్టర్లకు నోటీసులు ఇచ్చింది. ఇది కార్మిక వర్గ హక్కులపై దాడిగానే చూడాలి. 8 గంటల పని విధానాన్ని రద్దు చేసే కుట్రలో భాగంగా పని వేళలు మార్చి 12 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టే కుట్రలో భాగంగా ఎన్టిపిసి యాజమాన్యం నోటీసులు ఇచ్చింది. వెంటనే కాంట్రాక్టర్లకు ఇచ్చిన నోటీసులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. పాత పనివేళలో యధావిడిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాం లేనట్లయితే ప్రతిఘటన తప్పదని తెలియజేస్తున్నాం. ఇంకా ఈ సమావేశంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి పెద్దపెల్లి జిల్లా నాయకులు ఆడెపు శంకర్, గూడూరి వైకుంఠం, గొల్లపల్లి చంద్రయ్య, మారుతి రాములు, కలవల రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## 22న పెద్దపల్లిలో మందకృష్ణ సదస్సు



**పెద్దపల్లి టౌన్ జనవరి 20 అక్షరం న్యూస్**

ఈ నెల 22న పెద్దపల్లి అమర్ చంద్ కళ్యాణ మంటపంలో జరగనున్న సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మెస్పి రాష్ట్ర నాయకులు అంబాల రాజేందర్, జిల్లా అధ్యక్షులు మంథని చందు పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ పెద్దపల్లిలో లక్ష డప్పులు, లక్షా గొంతులతో హైదరాబాద్లో నిర్వహించే సదస్సు సన్నాహక సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు. మంద కృష్ణ హాజరయ్యే సమావేశానికి జిల్లాలోని ప్రతి గ్రామం నుండి డప్పులతో మాదిగలు, కవులు, కళాకారులు, ఉద్యోగులు, మహిళలు, విద్యార్థులు, ఉప కులాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జీ అంబాల నరేష్, జిల్లా అధికార ప్రతినిధి సిరిసిల్ల శంకర్, తాండ్ర శ్రీనివాస్ ఎమ్మెస్పి జిల్లా కార్యదర్శి కల్వల మల్లేష్, మండల కో ఇంచార్జ్ అరికిళ్ల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏటిసి సెంటర్ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఐటిఐ ప్రాంగణంలో ఏటీసీ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -20 అక్షరం న్యూస్**

పెద్దపల్లి ఐటిఐ సెంటర్ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఐటిఐ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి 6 ట్రేడ్ లతో యువతకు ఉపాధి శిక్షణ అందించేందుకు ఐటిఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఏటిసి ( అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, జనవరి నెలాఖరులోపు నిర్మాణ పనులు పూర్తి చేసి పరికరాలను అమర్చేందుకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. 6 ట్రేడ్ కోర్సులకు సంబంధించి పరికరాలు ఐటిఐ కు చేరుకున్నాయని, భవన నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తే 25 రోజులలో సంబంధిత పరికరాలను ఇన్ స్టాల్ చేసి యువతకు శిక్షణ తరగతులు ప్రారంభించవచ్చని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. చివరి దశలో ఉన్న భవన నిర్మాణ పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఐటిఐ ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మధారపు మమత చూపు సజీవం

**-నేత్రదానంతో ఇద్దరి అంధుల జీవితాల్లో వెలుగు**

**-లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలని సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రాలు సేకరణ**

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 20 అక్షరం న్యూస్:**



ఆమె లేకున్నా ఆమె కళ్ళను ఇద్దరికీ నేత్రదానం చేసి అందుల జీవితాల్లో వెలుగు నింపిన మాదారపు మమత. రామగిరి మండలం సెంటినరీకాలనీ లో నివాసం ఉంటున్న మాదారపు కేశవరావు కమల పెద్ద కూతురు మమత (35)సోమవారం ఉదయం మృతి చెందడం జరిగింది. అనంతరం లైన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ డైరెక్టర్స్ మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి నేత్రదానంపై కుటుంబానికి అవగాహన కల్పించగా కుటుంబ సభ్యులు నేత్రదానానికి ఒప్పుకోవడం జరిగింది వెంటనే సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి లకు సమాచారం అందించగా వెంటనే కరీంనగర్ నుండి టెక్నీషియన్ గాజుల సతీష్ పంపించగా వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ సభ్యుల సహకారం తో నేత్రాలను సేకరించి హైదరాబాదులోని ఎల్.వి.ప్రసాద్ ఐ బ్యాంక్ కి పంపించడం జరిగింది. ఇద్దరి అందులకు చూపులు ప్రసాదించిన మమత తల్లిదండ్రులు కేశవరావు కమల మరియు కుటుంబ సభ్యులకు , వారి బంధుమిత్రులకు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలని మరియు సదాశయ ఫౌండేషన్ తరపున మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మృతురాలికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మేకల మారుతి యాదవ్ , అల్లెంకి రామారావు,డైరెక్టర్ మధుకర్ రెడ్డి యాదవ్, సదశయ ఫౌండేషన్ ఆర్గనైజేషన్ కొండ సమ్మయ్య,శ్రీకాంత్ రావు, గౌడ సత్యం,కొదటి రాము,రాజా శేఖర్ రెడ్డి,ప్రకాష్ రావు,భీం రావ్,సురేందర్ రావు,అంజలి రెడ్డి, పాపేశ్వర్ రావు,కపరబోయిన భాస్కర్, ఆనందం, పాషా,శ్రీనివాస్ రెడ్డి,సత్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ తెలిసి ఉండాలి

**.... ట్రాఫిక్ సిఐ బర్ల అనిల్ కుకుమార్**

**.... మదర్ తెరిసా కాలేజీలో ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన**



**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 20 అక్షరం న్యూస్**

రోడ్ భద్రత మాసోత్సవల సందర్భంగా పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు పెద్దపల్లి లోని మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ గారు మాట్లాడుతూ.... వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాల న్నారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తొందరపాటుతనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. అతి వేగంతో, అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో నడిపే వారితోపాటు ఎదుటి వారు కూడా ప్రమాదా లకు గురయ్యే అవకాశం ఉందన్నారు. విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పొందే అవకాశం ఉంటుంది. దీని వల్ల ఆ విద్యార్థి పెరిగి పెద్దయిన తరువాత ట్రాఫిక్ నిబంధనలు పాటించినట్లయితే భవిష్యత్లో రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ జాహెద్ప్రిన్సిపాల్ శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు

# కాంట్రాక్ట్ పనులను త్వరగా ప్రారంభించాలి



-ఏపీఏ జి.యం

**రామగిరి అక్షరం న్యూస్ జనవరి 20**

అడ్రియాల ప్రాజెక్ట్ గనిలో కాంట్రాక్టు పనులను త్వరగా ప్రారంభించాలని వెన్సర్ కంపెనీ ప్రతినిధులకు అడ్రి యాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజ ర్ కొప్పుల వెంకటేశ్వర్లు సూచించారు. సోమవారం జీఎం కార్యాలయం నందు వెన్సర్ కంపెనీ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ గనిలోని వివిధ పనులకు వెన్సర్ కంపెనీకి ఇచ్చిన కాంట్రాక్టు ప్రకారం ఏప్రిల్ లోపు పనులను చేపట్టాలని, అందుకు తగిన ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, వెన్సర్ కంపెనీ ప్రతినిధులు కరుణాకర్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు తహసిల్దార్

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 20 అక్షరం న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు వంటి అర్హుల జాబితాను గుర్తించడానికి శ్రీరాంపూర్ మండలంలో 21 నుండి 23 జనవరి వరకు ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి అర్హుల జాబితా గురించి చర్చించి నిర్ణయం తీసుకుంటారని కొత్తగా దరఖాస్తు చేసుకో దలచిన వారు గ్రామ సభలలో దరఖాస్తు చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియ లాగా కొనసాగుతుందని శ్రీరాంపూర్ తహసిల్దార్ ప్రకటనలో తెలియజేస్తూ ఇట్టి గ్రామసభలను విజయవంతం చేయాలని మండల ప్రజలను కోరడం జరిగింది.

# దుండగులను కఠినంగా శిక్షించాలి



**జఫర్ గడ్, జనవరి20, అక్షరంన్యూస్ :**

రంగారెడ్డి జిల్లా తుక్కుగూడా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు మీద దాడి చేసిన దుండగులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ డిమాండ్ చేశారు.సోమవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జ్ లతో నిరసన తెలపాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు మండలంలోని హిమ్మత్ నగర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024 డిసెంబర్ 21 సాయంత్రం బోధనాభ్యసన ప్రక్రియలో భాగంగా పాఠశాల ఆవరణలో 8వ తరగతి విద్యార్థులకు బోధన చేస్తున్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయు డు కంబాలపల్లి రాములు మోకాలు పొరపాటున అయ్యప్పమాల వేసుకున్న విద్యార్థికి తగిలిందనే నెపంతో డిసెంబర్ 23(సోమవారం) ఉదయం 11గంటల సమయంలో పాఠశాలతో ఏమాత్రం సంబంధం లేని భక్తుల ముసుగులో ఉన్న అసాంఘిక శక్తులు సుమారు 50మంది ( కొందరు అయ్యప్ప మాల ధారులు, మరికొందరు ఇతరులు) చొరబడి రాములు పై దాడి చేసి అసభ్యకర పదజాలంతో దూషించడంతో పాటు విచక్షణ రహితంగా కొట్టారని వేసుకున్న బట్టలు చింపి వేశారని ఆయన వివరించారు.8వ తరగతి విద్యార్థి కాళ్ళు మొక్కించి అవమానించారని ప్రధానోపాధ్యాయుని విధులకు ఆటంకం కల్పించడమే కాకుండా పాఠశాల కార్యాలయంలో ఉన్న పర్నిచర్ ధ్వంసం చేశారని ఆయన తెలిపారు.

అదేరోజు ప్రధానోపాధ్యాయు డు పోలీసులకు ఫిర్యాదు చేయగా,దాడి చేసినవారు బెదిరించి పిర్యాదు వాపసు తీసుకునేటట్లు చేశారని... తదుపరి ప్రధానోపాధ్యాయు డు రాములు తనకు జరిగిన అవమానాన్ని సహించలేక ధైర్యం కూడగట్టుకుని తిరిగి డిసెంబర్ 29న పహాడీషరీఫ్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశారని ఆ మేరకు ఎఫ్ఐఆర్ నెం.682/2024 నమోదు అయ్యిందని కానీ నెల రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు నిందితులను పోలీసులు అరెస్టు చేయలేదని ఆరోపించారు.

లోగడ నిజామాబాద్ జిల్లా కోటగిరి ఉన్నత పాఠశాలలో సైతం మతం ముసుగులో కొందరు అరాచకవాదులు మల్లికార్జున్ అనే ఉపాధ్యాయునిపై ఇదే విధంగా దాడి చేసి అవమానించారని ఇటువంటి సంఘటనలు ఉపాధ్యాయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నాయని పాఠశాల్లో ప్రశాంత వాతావరణాన్ని భగ్నం చేస్తున్నాయని కనుక పాఠశాలల్లో ఉపాధ్యాయుల పై అరాచక శక్తుల దాడులను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని జయప్రకాశ్ డిమాండ్ చేశారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జనగామ జిల్లా 2025 వార్షిక సంఘ జిల్లా క్యాలెండర్ ను పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్ యూటీఫ్ ఉపాధ్యాయుల సంక్షేమం ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు పాటుపడుతోందని వివరించారు.ఈ కార్యక్రమంలో టీ ఎస్ యూటీఎఫ్ జఫర్ గఢ్ మండల అధ్యక్షుడు భూక్యా వంశీకృష్ణ ఉపాధ్యాయులు కడారి వసంత గాదె వెంకటస్వామి. పోరిక మంజుల పాల్గొన్నారు.

## మాల మహానాడు ఆఫ్ ఇండియా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా దేవి లక్ష్మీనారాయణ నియామకం

**మాలమహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డా పసుల రామ్మూర్తి రాష్ట్ర అధ్యక్షులు జూపక సుధీర్**



**జ్యోతి నగర్ ఎన్ టి పి సి జనవరి 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని లో సోమవారం జాతీయ యువజన కార్యదర్శి మగ్గిడి దీపక్ కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా జాతీయ అధ్యక్షులు డా పసుల రామ్మూర్తి రాష్ట్ర అధ్యక్షులు జూపక సుధీర్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల హక్కుల కోసం ఉద్యమస్తాం మాలలను అనగా తొక్కాలని ఏ పార్టీ అయినా ఏ ప్రభుత్వాలు చూసినా వారికి తగిన విధంగా గుణపాఠం చెప్తాం అన్నారు.త్వరలో హైదరాబాద్ లో 2 వేయిల గొంతుకలు 2 లక్షల గుతుపలతో బల ప్రదర్శన చేయడం జరుగుతుంది మేము ఆ రాజ్యాంగానికి కట్టుబడి ఉన్నాము మీకు డప్పులు వృత్తి అయితే మాకు గుతుపే మ వృత్తి గుర్తుంచుకో మంద కృష్ణ మాదిగ అని అన్నారు కొంత మంది బి సి గాయకులు కూడ వర్గీకరణ కు మద్దతు చెప్పడం బావ్యం కాదు అన్నారు వారు మాలల పై విష ప్రచారం మానుకోవాలి అని అన్నారు మనువాదుల కుట్ర గూర్చి చెప్తూనే బీజేపీ కి అనుకూల వర్గీకరణ కు మద్దతూ చెప్పడం వారి దిగ జారుడు తనమే అన్నారు అరె దేవకర్ణ కారెంగుల శ్రీశైల రాష్ట్ర మహిళ గంట బబిత జిల్లా యువజన అధ్యక్షులు ఎరుకల రాజ కిషోర్ కందుల కుమార్ బీమా సుధీర్ తిగుట్ల నవీన్%ట% అరె లక్ష్మి ఎరుకల లావణ్య కాసార్ల రాజమ్మ కత్తెర మల్ల సునీత గడ్డం మాలతీ కాసార్ల కళావతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ సంఘం 2025- క్యాలెండర్ ఆవిష్కరణ...



**సూర్యాపేట జనవరి 20 అక్షరం న్యూస్**

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ల సంఘం 2025 క్యాలెండర్ ను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూర్యపేట జిల్లా విద్యాధికారి భాను నాయక్, ప్రిన్సిపల్స్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పెరుమాళ్ళ యాదయ్య ఉపాధ్యక్షులు కృష్ణయ్య, కార్యదర్శి విజయ నాయక్, సంయుక్త కార్యదర్శి రాజమోహన్, కోశాధికారి పాండయ్య మద్దిమడుగు సైదులు, ప్రభాకర్ రెడ్డి వేముల,తదితరులు పాల్గొన్నారు

## నేటి నుండి గ్రామాలలో గ్రామసభలు

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 20 అక్షరం న్యూస్:**

నేటి నుండి ఆగస్టు 25 గురువారం వరకు రామగిరి మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని రామగిరి ఎంపీడీవో శైలజ రాని తెలిపారు.కేటాయింపబడిన సమయములో నాలుగు పథ కములకు సంభందించి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లకు సంభందించి ఆయా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుంది ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. 21 తేదీ మంగళవారం రోజున బుధవారం పేట, రాజాపూర్, పన్నూర్, రత్నాపూర్, సుందిళ్ల గ్రామాలలో 22 బుధవారం రోజున ఆదివారం పేట, లద్నాపూర్, పెద్దంపేట, వెంకటరావుపల్లి, కలవచర్ల, ముత్యాల గ్రామాలలో 23వ తేదీ గురువారం రోజున బేగంపేట, నవపేట్, నాగ పల్లి, లొంక కేసారం, జల్లారం, చందనాపూర్ గ్రామాల్లో గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## శ్రమ దోపిడీకి గురవుతున్న రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు

**సిఐటియు జిల్లా కోశాధికారి ఎం రామాచారి ,**




**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం రైల్వే కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం రామగుండం రైల్వే డిపో వద్ద సిఐటియు జెండాను యూనియన్ ప్రధాన కార్యదర్శి బొంకూర్ మహేష్ ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా కోశాధికారిఎం రామాచారి. జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి . హాజరై మాట్లాడారు. దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన రైల్వే రంగంలో కాంట్రాక్టు కార్మికులు రోజురోజుకు పెరిగి పోతున్నారని వారికి ఉద్యోగ భద్రత లేదని, అన్నారు.రైల్వే స్టేషన్,కాలనీ హౌస్ కీపింగ్,రన్నింగ్ రూం కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం అమలు కావడం లేదని,అలాగే వర్క్ షాప్, ట్రాక్ మెయింటెనెన్స్ , హౌస్ కీపింగ్, రన్నింగ్ రూం, సైడింగ్ డిపార్టుమెంటు లలో బోనస్ అమలు కావడం లేదని అన్నారు.రైల్వే కాంట్రాక్టు కార్మికుల కు చట్ట బద్ధమైన ,కనీస వేతనం,పిఎఫ్,, ఈఎస్ఐ, బోనస్ కాంట్రాక్టర్ల ద్వారా అమలు చేయించే భాధ్యత రైల్వే యాజమాన్యం దే అన్నారు .బోనస్,పిఎఫ్, ఈఎస్ఐ అమలు కోసం పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎం రామాచారి,ఎన్ బిక్షపతి. బొంకూరి మహేష్, ఎండి యాసీన్, కే తిరుపతి, సరళ, ప్రదీప్, రాజు,అతీక్,కుమార్, పాల్గొన్నారు.

## మేడిపల్లి గ్రామ శివారులో డంపింగ్ యార్డ్ సల ప్రతిపాదన విరమించుకోవాలి...

**23న ఆర్జీవన్ కార్యాలయం ముట్టడి**



**జ్యోతి నగర్ ఎన్ ఎన్ టి పి సి జనవరి 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ చెత్త డంపింగ్ యార్డ్ కోసం మేడిపల్లి గ్రామ శివారులో స్థల ప్రతిపాదనను విరమించుకోవాలని కోరుతూ గతంలో జిల్లా కలెక్టర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆర్ జి వన్ జీఎంకు కలిసి వినతి పత్రాలు సమర్పించామని కార్పొరే టర్లు కే కృష్ణవేణి శ్రీనివాస్ తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజల పరిస్థితిని అధికారులకు వివరించగా, మరొక చోట స్థలం కేటాయిస్తామని హామీ ఇవ్వగా, కానీ మున్సిపల్ అధికా రులు మాకు ఇక్కడే సింగరేణి యాజమాన్యం స్థలం కేటాయించిందని, భూమిని చదును చేయడం ప్రారంభించగా, మేము మూడు నాలుగు సార్లు అడ్డుకోవడం జరుగుతుంది. సోమవారం మూడవ డివిజన్ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ ఐదవ డివిజన్ కార్పొరేటర్ కలవచర్ల కృష్ణవేణి పర్యావరణ సామాజిక కార్యకర్త ఉమా మహేశ్వర్ మరియు గ్రామ ప్రజలతో కలిసి డంపింగ్ యార్డ్ కోసం స్థలం దగ్గరికి వెళ్లి, ఈ సందర్భంగా మాట్లాడు తూ డంపింగ్ యార్డ్ వలన చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అనారోగ్య సమస్యలు కాలుష్యం పెర గడం చుట్టుపక్కల రైతుల పొలాల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని డంపింగ్ యార్డ్ సల ప్రతిపాదనను బుధవారం లోపు విరమించుకోకపోతే, ఈనెల 23 గురువారం రోజున మూడవ ఐదవ డివిజన్ల పరిధిలోని గ్రామాల ప్రజలతో ఆర్జివన్‌జిఎం ఆఫీసును ముట్టడిస్తామని చెప్పారు.

## కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ లాన్

# టెన్నిస్ పోటీలు ప్రారంభించిన సీపీ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీలు కోసం క్రీడాకారుల ఎంపికకై కాళేశ్వరం జోన్ స్థాయి లాన్ టెన్నిస్ పోటీలు రామగుండము పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో సోమవారం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజీ పోలీస్ అధికారులతో కలిసి ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు సిపి స్వయంగా సర్వీస్ చేసి ఆటలను ప్రారంభించినట్టుగా ప్రకటించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...ఈ క్రీడల్లో ప్రతిభ కనబరి చిన క్రీడాకారులు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గోనాల్సి వుంటుందని. క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదని, మీరు క్రీడల్లో ఎంత ప్రతిభ కనబరిచారో అనేది ముఖ్యమని, క్రీడల ద్వారా మీ శారీరక ధారుడ్యం పెరగడంతో పాటు, పనిఒత్తిళ్ళను అధిగమించి ఆరోగ్యంగా వుంటారని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇక్కడ ఉత్తమ ప్రతిభ కనబరిచి కాలేశ్వరం జోన్ తరుపున రాష్ట్ర స్థాయిపోటీలలో పాల్గొని అక్కడ కూడా కాళేశ్వరం జోన్ కు అత్యధిక పతకాలు సాధించి మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, సంపత్, ములుగు ఆర్ఐ సంతోష్, పీజికల్ డైరెక్టర్స్ శ్రీనివాస్, విజయ్ కుమార్, జోన్ పరిధిలోని లాంగ్ టెన్నిస్ క్రీడాకారులు పాల్గొన్నారు.






## స్వశక్తి మహిళల మొబైల్ ఫుడ్ కోర్టు ప్రారంభించిన మేయర్





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాలు సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా తమ కాళ్ళ మీద తాము నిలబడేందుకు ప్రయత్నం చేయాలని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. సోమవారం స్వశక్తి మహిళలు ఏర్పాటు చేసుకున్న మొబైల్ ఫుడ్ కోర్ట్ ను పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ తో కలిసి సోమవారం సాయంత్రం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక వేత్తలుగా మహిళలు ఎదగడానికి ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలను అందిస్తుందని అన్నారు. రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ , జిల్లా మంత్రివర్యులు శ్రీధర్ బాబు , రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి సహకారంతో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని రామగుండం స్వశక్తి మహిళలు క్యాంటీన్లు , ఇతరత్రా స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకోవాలని అన్నారు. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ మెప్మా సహకారంతో రుణాలు పొంది స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకొని స్వశక్తి మహిళలు ఆర్థికంగా ఎదగాలని అన్నారు. మొబైల్ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన 22 వ డివిజన్ క్రషర్ నగర్ కు చెందిన సిరి చందన మహిళా పొదుపు సంఘం ( కల్ప వృక్షం మహిళా సమాఖ్య ) సభ్యురాళ్లను అభిన%శీ%దించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బాల రాజ్ కుమార్ , శంకర్ నాయక్ , నాయకులు పాతపెల్లి ఎల్లయ్య, నగర పాలక సంస్థ ఇ ఇ రామన్ , మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ లు , ఆర్ పిలు , సిరి చందన మహిళా పొదుపు సంఘం సభ్యురాళ్ళు లావణ్య , సంధ్యా రాణి , పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నూనె లతా మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో చేరేందుకు ఆహ్వానం



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.20/అక్షరం న్యూస్**
తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల కొత్తగూడెం నందు 5 వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ ఎంఏ.ఫర్వీన్ బేగం పిలుపునిచ్చారు. తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో ఎస్టి-3, ఎస్సి-5, ఓసి-2, బీసీ- 10, మిగతావి ముస్లిం మైనార్టీ విద్యార్థులకు సీట్లు కలవని, పాఠశాలలో చేరేందుకు ఈ అవకాశాన్ని కొత్తగూడెం పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ ఎంఏ ఫర్వీన్ బేగం కోరారు. వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 7780772024, 9701493451, 8499030387.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు ....అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -20 అక్షరం న్యూస్**
జిల్లాలో నిర్వహించు గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత కలెక్టరేట్ లోని గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూలి గణతంత్ర దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు , సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి ఫ్లాగ్ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. గణతంత్ర వేడుకల డయాస్ , సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, దీనిని అప్రమత్తంగా నిర్వహించాలని అన్నారు. ఏఎన్ఏం ఆధ్వర్యంలో వైద్య బృందాలచే శిభిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ముఖ్య అతిథి గా జిల్లా కలెక్టర్ అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా అందజేయాలని అన్నారు. గణతంత్ర వేడుకల అవసరమైన మేర త్రాగు నీటి క్యాన్లు ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు మున్సిపల్ కమిషనర్ సమన్వయంతో ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ప్రాదాన్యత అంశాలకు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో సాంస్కృతిక కార్యక్రమాల కోసం పాఠశాల విద్యార్థులను తరలించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని వారికి అవసరమైన ఏర్పాట్లను పెద్దపెల్లి తహసిల్దార్ తో సమన్వయం చేసుకుంటూ ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ విద్యాశాఖ అధికారికి సూచించారు. గణతంత్ర వేడుకల సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండాలని, విద్యుత్ సరఫరా ఇబ్బందులు రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది ప్రశంసా పత్రాలు అందజేసేందుకు ప్రతిపాదనలు పంపాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జనవరి 26 నుంచి ప్రభుత్వం అమలు చేసే 4 కార్యక్రమాల లబ్ధిదారులకు ప్రోసిడింగ్స్ పంపిణీ కొరకు వేడుకల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసి సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ -అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 20 అక్షరం న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చినటువంటి వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని రామగిరి తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొండయ్య గౌడ్ తెలిపారు. కులాల సర్వే ( కుల గణన) ఆధారంగా రూపొందించిన జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలనకు పంపారు. నిర్ణీత ధృవీకరణ తర్వాత, అర్హులైన సభ్యులందరికి కొత్త రేషన్ కార్డులు జారీ చేయబడుతాయి. ఈనెల 21 మంగళవారం నుంచి రామగిరి మండలంలోని గ్రామాలలో గ్రామసభ నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం కులగణన జాబితా పరిధిలోకి రాని వారు లేదా ఇప్పటికే సమర్పించిన సభ్యుల చేరిక దరఖాస్తు (జాబితాలో లేని వారు) కొత్త రేషన్ కార్డు కోసం రామగిరి మండల పరిధిలోనీ గ్రామాలలో నిర్వహించే గ్రామసభ సమావేశాల్లో తాజా దరఖాస్తులను సమర్పించ వచ్చు అని తెలిపారు. అర్హులైన మరియు అవసరమైన వ్యక్తులందరికి రేషన్ కార్డు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది. ప్రజలందరూ ఇటువంటి ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క - కొమరయ్య గౌడ్ తెలిపారు..

## పసి పాపపై మానవ మృగం మూర్ఖత్వం...

### జనగామ జిల్లాలో ఘటన

**జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరం న్యూస్)జనవరి 20:** ముక్కుపచ్చలారని పసి పాపపై.. మానవత్వాన్ని మంటగలుపుతూ మానవ రూపంలో ఉన్న మృగం మూర?త్వం చూపించిన ఘటన జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని ఒక గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. మండలంలోని ఒక గ్రామంలో మానవత్వం మరిచిన కామాందుడు.. అభం శుభం తెలియని సుమారు ఐదు సంవత్సరాల వయస్సు గల పాపపై అదే గ్రామానికి చెందిన 24ఏళ్ల యువకుడు లైగింక దాడికి పాల్పడి మానవత్వ విలువలను మంట గలిపాడు. విషయం తెలిసిన చిన్నారి కుటుంబ సభ్యులు పోలీసులకు పిర్యాదు చేశారు. దీంతో పోలీసులు యువకుడిపై ఫోక్సో కేసు నమోదు చేశారు.

# అధిక జనాభా అవసరమా !





**సుల్తానాబాద్, అక్షరం ప్రతినిధి జనవరి 20.(మహమ్మద్ యూసుఫ్ అలీ )**
చాలీచాలని జీతం తో దినమంతా ఊడిగం చేసినా కనీస అవసరాలు సమకూర్చు కోలేక పోతున్న వారు మన సమాజం లో కోట్ల సంఖ్యలో ఉన్నారు, వీరికి పిల్లలను పెంచడం కాస్త భారమే. అలా అని పిల్లలు లేకుండా జీవితాలు ముగించడం లేధు, ప్రతి ఇంట్లో ఒకరో ఇద్దరో పిల్లలు ఉన్నారు, వారి పోషణ కు ఆ తల్లి తండ్రుల కష్టపడటం మామూలు విషయంగా మారింది. ఏదో రకంగా సమయం గడుస్తుంది,పిల్లలు ఎధుగుతారు,వాళ్ళ కాళ్ళ పై వారు నిలబడి జీవితాని సాగదీస్తారు, ఈ ప్రక్రియ మన సమాజం లో తర తరాలుగా సాగుతుంది. పాతికేళ్ల కిందటి వరకూ భారత ప్రభుత్వం కోట్ల రూపాయలను ఖర్చు పెట్టి కుటుంబ నియంత్రణ గురించి అవగాహణ పెంపొందించడానికి ప్రయత్నించింది. ఆ తర్వాత జనాలకే అవగాహణ వచ్చింది. ఇష్టానుసారం పిల్లలను కనడం వల్ల పోషణ ఇబ్బంది అవుతుందని వారికి అర్థం అయ్యింది. ముగ్గురు పిల్లల వరకు నియంత్రణ కొనసాగించిన జనాలు, కాల క్రమేణా రెండు నుంచి దిగ జారీ ఒక్కరే చాలని సర్దుకుంటున్నారు. కోట్లాది కుటుంభాలు కేవలం ఒక్క సంతానం తోనే సరిపెట్టుకున్నారు. పెరిగిన ఖర్చులు,విద్యా,వైద్యం,తో పోటీ పడి సాదించాల్సిన విద్యాలయాల సీట్లు, అందుకు ట్రెనింగ్ అంటూ, పెరిగిన ఖర్చులు,సమాజం తో సమానంగా సాగేందుకు కావల్సిన వసతులు,మోటార్ బైకు,సెల్ ఫోను,బ్రాండెడ్ దుస్తులు,లాంటి వసతులు సమకూర్చేందుకే మద్య తరగతి మనిషి తల్లడిల్లి పోతున్నాడు. పైగా. పట్టణ ప్రాంతాల్లో నివశిస్తున్న గ్రామీణ కుటుంబాలు,ఇంటి అద్దె నుంచి స్కూలు చదువుల వరకు ప్రతి నెల చెల్లించాల్సిన ఖర్చుల భాద ఓ వైపు ఉంటే, ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు ఊడుతుందో తెలియని ప్రైవేట్ ఉద్యోగం. ఇలా సాగుతున్న ఈ జీవన ప్రక్రియ లో రాజకీయ ప్రవేశం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. మొన్నీమద్య ఉత్తర భారత దేశం నుంచి ఓ నాయకుడు పిల్లలను ఎక్కువగా కనాలని పిలుపునిచ్చాడు. దీనికి మతానికి లింకు పెట్టాడు. ఈ విషయం కొంత సద్దు మనగ్గనే మన ఆంధ్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏకంగా పోలిటికల్ భాగస్వామ్యాన్ని ప్రకటించారు. ఎక్కువగా పిల్లలు కనాలని,తమ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కనీసం ఇద్దరు పిల్లలు ఉంటేనే.. పోటీ చేసేందుకు అర్హత కల్పిస్తామని అంటున్నారు. జనాభా అనేది రెండువైపులా పదునున్న కత్తి లాంటిది. ఏ దేశంలోనైనా జనాభా ఎక్కువున్నా ఇబ్బందే, తక్కువున్నా ఇబ్బందే. ఇంకా చెప్పాలంటే.. మానవ వనరుల్ని ఎలా వాడుకుంటున్నారు అనేది కీలక అంశం. చైనాలో ఒకప్పుడు జనాభా ఎక్కువ. ఇప్పుడు జనాభాని పెంచేందుకు ఆ దేశం ప్రయత్నిస్తోంది. అలాగే జపాన్, యూరప్ దేశాల్లో కూడా జనాభా కొరత బాగా ఉంది. మన దేశంలో ఆ పరిస్థితి లేదు. విపరీతంగా జనాభా ఉంది. కానీ ఈ మానవ వనరుల్ని ఉపయోగించుకునే విధంగా అభివృద్ధి జరగడం లేధు. ఎక్కువ సంతానం కనండి అని పిలుపునిచ్చే వారు పిల్లలను పెంచడంలోని భారాన్నిప్రభుత్వం పంచుకుంటుందా! అనే ప్రశ్న కు జవాబు ఇవ్వాలి. వాస్తవం ఏంటంటే ఉన్న వారికే దిక్కు లేధు. ప్రభుత్వ స్కూళ్లను పట్టించుకోరు, ప్రభుత్వ వైద్యాశాలలను పట్టించుకోరు, పిల్లలకు అన్ని వ్యాక్సీన్లను ఇవ్వలేరు, పిల్లల పోషకాహారం కోసం ఏమీ చేయరు! ప్రజలు మాత్రం పిల్లలను కనేసి, జీవితాలను సార్థకం చేసుకోవాలని పిలుపునివ్వడం హాస్యాస్పదం. కోట్ల మంది పిల్లలు పోషకాహర లోపంతో బాధపడుతున్న దేశంలో, ప్రసవంలో మరణాలు, ప్రసవించడం వల్ల శారీరక ఇబ్బందులను ఎదుర్కొంటూ తగిన పోషకాహారం అందక జబ్బుల బారిన పడుతున్న తల్లులు, ప్రసవం సమయంలో తగిన వైద్య సేవలు అందే అవకాశం లేక అప్పుడే ప్రాణాలను పోగొట్టుకుంటున్న స్త్రీలు, గర్భంలో ఉన్నప్పుడు తగిన వైద్యం-పోషణ లేక పుట్టుకతోనే మరణిస్తున్న శిశువుల లెక్కేసుకుంటున్నాం మనం! ఈ సమస్యల పరిస్కారం కోసం ప్రతి పక్షమో,ప్రజాలో గొంతు విప్పి అడిగితే సమాధానం చెప్పలేని పాలకులు. ఇలా సాగుతున్న ఈ సిస్టమ్ లో పిల్లలను కనండి అని పిలుపునివ్వడం సరైంది కాదేమో. ! నగరాలకు,పట్టణాలకు,మున్సిపాలిటీ కేంద్రాలకు మధ్య ఖర్చుల మద్య ఎక్కువ వ్యత్యాసం లేధు. ఇదే విషయం విద్యా వైద్య ఖర్చుల్లో కూడ సమానంగానే ఉంటుంది. ఉదయం లేవగానే పిల్లల ఫీజులు, వారి ఖర్చుల లెక్కలేసుకుంటూ, వారికి సమకూర్చి పెట్టాల్సిన వసతుల గురించి ఆలోచిస్తు జీవితాలనే గడిపే వారు ఎక్కువగా ఉన్న మన సమాజం ఎక్కువ పిల్లలను ఆఫర్డు' చేయలేరు. దీనికి కారణం వారికి పిల్లలంటే ఇష్టం లేక కాదు,సరైన దారిలో పోషించే స్థోమత భారం కావడమే. ఖర్చుల తో సమానంగా సంపాదన లేక బతుకు ను ఒక సవాల్ గా తీసుకుని జీవిత విన్యాసం సాగదీస్తున్నా మన సమాజంలో మన నాయకులు ఇస్తున్న పిలుపు నవ్వుల పాలవ్వడం తధ్యం.

# రూపే క్రెడిట్ కార్డుదారులకు గుడ్‌న్యూస్.. ఇక సేమ్ రివార్డులు!



రూపే క్రెడిట్ కార్డులకు సంబంధించి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ బ్యాంకులకు కీలక సూచన చేసింది.ఇతర కార్డు లావాదేవీలపై అందించే రివార్డులు, ఇతర ప్రయోజనాలు మాదిరిగానే రూపే కార్డులకు, వాటితో చేసే యూపీఐ లావాదేవీలకూ అందించాలని పేర్కొంది. సెప్టెంబర్ 1 నుంచి తమ ఆదేశాలు పాటించాలని సూచించింది. దీనివల్ల రూపే కార్డులను ఉపయోగించి సాధారణ, యూపీఐ లావాదేవీలు చేసే వారు మరిన్ని రివార్డులను అందుకొనే అవకాశం ఉంది."క్రెడిట్ కార్డు రివార్డులు అనేవి కార్డు వినియోగం పెంచడంలో కీలక భూమిక పోషిస్తాయి. రూపే క్రెడిట్ కార్డు, రూపే క్రెడిట్ కార్డు యూపీఐ లావాదేవీలపై అందించే ప్రయోజనాలు.. ఇతర కార్డు లావాదేవీలపై అందిస్తున్న రివార్డులు, ఇతర ప్రయోజనాలతో పోలిస్తే ఏమాత్రం తక్కువ కాకుండా చూసుకోవాలి" అని ఎన్‌పీసీఐ బ్యాంకులకు సూచించింది. సెప్టెంబర్ 1 నుంచి తమ ఆదేశాలు అమలయ్యేలా చూడాలని పేర్కొంది. ఇంటర్‌ఛేంజ్ ఫీజు వర్తించే లావాదేవీలను దీన్నుంచి మినహాయించింది.క్రెడిట్ కార్డులను వినియోగించి యూపీఐ లావాదేవీలు చేసే వెసులుబాటును ఆర్‌బీఐ 2022లో కల్పించిన సంగతి తెలిసిందే. దీంతో రూపే క్రెడిట్ కార్డుల జారీని బ్యాంకులు మొదలు పెట్టాయి. ఫిజికల్‌గానూ, డిజిటల్‌గానూ ఈ క్రెడిట్ కార్డులను జారీ చేస్తున్నాయి. అయితే, రూపే క్రెడిట్ కార్డు లావాదేవీలపై ఇస్తున్న రివార్డులు.. ఇతర క్రెడిట్ కార్డుల కంటే తక్కువగా ఉంటున్నాయి. ఈ అంతరాన్ని తొలగించేందుకు తాజాగా ఎన్‌పీసీఐ ఆదేశాలు ఇచ్చింది. ఉదాహరణకు సాధారణ కార్డులు ఏదేని లావాదేవీపై 1 శాతం ప్రయోజనాన్ని అందిస్తుంటే.. రూపే వెర్షన్ కార్డులకు కూడా అవే ప్రయోజనాలను అందించాల్సి ఉంటుంది. ఫ్యూయల్, ఈఎంఐ లావాదేవీలు, ఈ-వ్యాలెట్ లోడింగ్ వంటి లావాదేవీలకు క్రెడిట్ కార్డు రివార్డులు వర్తించవు.


# చైనాలో 16 లక్షల టెస్లా కార్ల రీకాల్

బీజింగ్: ప్రముఖ విద్యుత్తు వాహన తయారీ సంస్థ టెస్లా కీలక నిర్ణయం తీసుకుంది. చైనాలో దాదాపు 16 లక్షల కార్లను రీకాల్ చేయాలని నిర్ణయించింది.చిన్న సాఫ్ట్‌వేర్ లోపమే అందుకు కారణమని తెలిపింది. సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్‌ను అందించి లోపాన్ని సవరిస్తామని తెలిపింది.కారు ట్రంక్ లాక్ విషయంలో కొన్ని లోపాలున్నట్లు గుర్తించామని టెస్లా ప్రకటించింది. కారు ప్రయాణిస్తున్న సమయంలో ట్రంక్ డోర్ దానికదే తెరుచుకునే ప్రమాదం ఉందని తెలిపింది. ఈ సమస్యను సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్ ద్వారా ఉచితంగానే పరిష్కరిస్తామని తెలిపింది. దిగుమతి చేసుకున్న మోడల్ ఎస్, మోడల్ ఎక్స్ సహా దేశీయంగా తయారుచేసిన మోడల్ 3, మోడల్ వై కార్లలో ఈ సమస్య ఉన్నట్లు తెలిపింది. 2020 అక్టోబర్ 15 నుంచి 2024 జులై 17 వరకు తయారుచేసిన కార్లకు అప్‌గ్రేడ్ అవసరమని వెల్లడించింది.టెస్లాకు చైనా ప్రధాన మార్కెట్. అమ్మకాలతో పాటు తయారీ కూడా అక్కడే ఎక్కువగా జరుగుతోంది. ఈ మధ్య టెస్లాకు అక్కడి దేశీయ సంస్థల నుంచి తీవ్ర పోటీ ఎదురవుతోంది. దీంతో కార్ల ధరలను పెద్దఎత్తున తగ్గించింది. అయినప్పటికీ.. చివరి త్రైమాసికంలో కంపెనీ ఆదాయం భారీగా తగ్గడం గమనార్హం.



# బిజినెస్

## భారీ లాభాల్లో స్టాక్ మార్కెట్ సూచీలు.. 24,250 ఎగువన నిఫ్టీ



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం భారీ లాభాలతో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మన సూచీలకు దన్నుగా నిలుస్తున్నాయి.మాంద్యం భయాలతో ఇటీవల వచ్చిన భారీ అమ్మకాల సెగ నుంచి ప్రపంచ మార్కెట్లు క్రమంగా కోలుకుంటున్నాయి. ఉదయం 9:22 గంటల సమయంలో సెన్సెక్స్ 811 పాయింట్లు లాభపడి 79,404 వద్ద కొనసాగుతోంది. నిఫ్టీ 265 పాయింట్లు పెరిగి 24,258 వద్ద ట్రేడవుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.88 వద్ద ప్రారంభమైంది.సెన్సెక్స్-30 సూచీలో ఆరంభంలో అన్ని షేర్లు లాభాల్లో ట్రేడవుతుండడం విశేషం. కోటక్ మహీంద్రా బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్, టైటన్, నెస్లే ఇండియా, రిలయన్స్, హెచ్‌యూఎల్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, ఎస్‌బీఐ, సన్‌ఫార్మా, పవర్ గ్రిడ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, టీసీఎస్ షేర్లు అత్యధికంగా లాభపడుతున్న జాబితాలో ఉన్నాయి.భారీ నష్టాల నుంచి అమెరికా మార్కెట్లు మంగళవారం కోలుకున్నాయి. అక్కడి ప్రధాన సూచీలు లాభాలతో ముగిశాయి. నేడు ఆసియా పసిఫిక్ మార్కెట్లు సానుకూలంగా కదలాడుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 76.49 డాలర్ల వద్ద కొనసాగుతోంది. విదేశీ సంస్థాగత మదుపర్లు మంగళవారం నికరంగా రూ.3,531 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. దేశీయ సంస్థాగత మదుపర్లు రూ.3,357 కోట్ల వాటాలు కొనుగోలు చేశారు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## అందరికీ సాయపడుతున్నా గౌరవం లేదు!



పురుషాధిక్య రంగంలో పనిచేస్తున్నా. నేనిక్కడ అందరితో చాలా బాగుంటాను. ప్రతి ఒక్కరితో మర్యాదగా నడుచుకుంటాను. అందరికీ పనుల్లో సాయపడతాను.అయినా నాకు తగినంత గౌరవం ఇవ్వరు. నాకు ఇటీవలే వేరే కంపెనీలో ఉద్యోగం వచ్చింది. నన్ను నేను మార్చుకోడానికి ఇదో మంచి అవకాశంగా భావిస్తున్నాను. ఏం చేయాలో సలహా ఇవ్వండి.'అందరితోనూ చాలా బాగుంటాను' అన్నారు దానికి అర్థమేమిటి? ప్రస్తుత మీ స్థితికి అనేక అంశాలు పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. అప్పుడే ఏం మార్చుకోవాలో ఒక అంచనాకు రావచ్చు. మీరు మీ విజయాల గురించి నిరాడంబరంగా ఉంటున్నారా? ప్రతి ఒక్కరి కృషిని గుర్తిస్తున్నారా? సహాయం చేస్తున్నానని అన్నారు... సహోద్యోగులకు సందర్భానుసారం సాయం చేస్తారా లేదా మీకు సిండ్రెల్లా సిండ్రోమ్ (చేయాల్సిన పనికన్నా ఎక్కువ చేసి ఇతరుల భారం తగ్గించి, తిరిగి వారు అదే రీతిలో మీకు సాయపడట్లేదని బాధపడటం) ఉందా? వీటన్నింటికీ సమాధానాలు కావాలి. ఈ సందర్భాలన్నింటిలోనూ చివరిది మినహా మిగిలిన లక్షణాలన్నీ మీరు కెరియర్‌లో ముందుకు వెళ్లడానికి ఉపకరిస్తాయి. అలాకాకుంటే మాత్రం మిమ్మల్ని మీరు కచ్చితంగా మార్చుకోవాలి. ఇందుకోసం మగవారిలా మారక్కర్లేదు...కానీ, అదనపు నైపుణ్యాలు పెంచుకోవాలి. ఇక, మీరు కొత్త ఉద్యోగానికి మారాలనుకోవడం మంచి విషయమే. పురుషాధిక్యత ఉన్న పరిశ్రమల్లో ఉద్యోగుల ఎంపిక, పదోన్నతులూ, విధుల్లో పక్షపాతం ఉంటుంది. మిమ్మల్ని మీరు మార్కెట్ చేసుకోవటం నేర్చుకోండి. మీ నైపుణ్యాలు, సామర్థ్యాన్ని వ్యక్తపరచండి. దానికి అనుగుణంగా మీ విలువను పెంచుకోండి. కావాలంటే థెరపిస్ట్ లేదా కెరియర్ కోచ్‌లను సంప్రదించండి.

## కాఫీలో నెయ్యి కలుపుకొని తాగితే ఎన్ని లాభాలో తెలుసా..? వీరికి దివ్యౌషధం..!



నెయ్యిలో ఒమెగా 3, 6, 9 లాంటి ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. అందుకే కాఫీలో నెయ్యి కలుపుకొని తాగితే శరీరంలో హెల్దీ ఫ్యాట్ పెరుగుతుంది. జీవక్రియ మెరుగవుతుంది.నెయ్యి కాఫీ ఉదయాన్నే తాగడం వల్ల కడుపు ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. అసిడిటీ సమస్యలు తగ్గడంతో పాటు జీర్ణక్రియ మెరుగ్గా ఉండేందుకు ఇది తోడ్పడుతుంది.నెయ్యి కాఫీ తాగడం వల్ల ఆరోగ్యానికి కొన్ని ప్రయోజనాలు చేకూరుతాయి. ఉదయాన్నే నెయ్యి కలిపిన కాఫీ తాగితే శరీరానికి పోషకాలు అందడం, బరువు తగ్గడం సహా బెనెఫిట్స్ ఉంటాయి. ఇందుకోసం ముందుగా సాధారణంగా కాఫీ తయారు చేసుకోవాలి. ఓ గ్లాసు కాఫీలో ఓ స్పూన్ దేశీ నెయ్యి వేసుకొని మరిగించుకోవాలి. ఆ తర్వాత స్టవ్ మీది నుంచి దించేసుకొని నెయ్యి కాఫీ తాగొచ్చు. ఇంకా బాగా కలవాలంటే బ్లెండ్ కూడా చేసుకోవచ్చు.ఘీ కాఫీ తాగడం వల్ల శరీరంలో ఎనర్జీ పెరుగుతుంది. మూడ్ కూడా మెరుగ్గా ఉంటుంది. నెయ్యిలో విటమిన్ ఏ,ఈ,కే లాంటి విటమిన్లు ఉంటాయి. దీంతో నెయ్యి కాఫీ తాగడం వల్ల ఇవి శరీరానికి అందుతాయి. అలాగే, శరీరానికి వెచ్చదనాన్ని కూడా ఈ కాఫీ కలిగిస్తుంది. నెయ్యి కాఫీ వల్ల జీర్ణక్రియకు మేలు జరుగుతుంది. ఇది ఆహారాన్ని జీర్ణం చేస్తుంది.నెయ్యి కాఫీ తీసుకోవడం వల్ల వాపును తగ్గించడంలో, పేగు లైనింగ్‌కు సహాయకారిగా ఉపకరిస్తుంది. హార్మోన్ ఉత్పత్తిని మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా మానసిక స్థితిని, ఏకాగ్రత పెరిగేలా చేస్తుంది. నెయ్యిలో విటమిన్ ఎ, ఇ, కె పుష్కలంగా ఉన్నాయి. ఆకలిని తగ్గిస్తుంది. దీని వల్ల త్వరితగతిన బరువు తగ్గేందుకు ఉపకరిస్తుంది. మొండి కొవ్వులను కరిగించటంలో కూడ ఇది సహాయపడుతుంది. నెయ్యి కాఫీ జీవక్రియను పెంచడంలో సహాయపడుతుంది. నెయ్యి కాఫీ రుచికరమైనది మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైనది. ఇది బరువు తగ్గించేందుకు తోడ్పడుతుంది. పొట్టలోని యాసిడ్ పరిమాణాన్ని తగ్గిస్తుంది. నెయ్యి కలిపిన కాఫీ తాగడం బరువు తగ్గేందుకు కూడా ఉపయోగపడుతుంది. ఆరోగ్యకరమైన ఫ్యాట్ అందించడం, తరచూ ఆకలి కాకుండా ఈ కాఫీ చేయగలదు.

## పసుపు రంగు దంతాలతో ఇబ్బందిపడుతున్నారా..?

### -ఇలా చేస్తే మీ చిరునవ్వులో మెరుపు ఖాయం..!!



తెల్లటి ముత్యాల్లాంటి దంతాలు ఉండాలని అందరూ కోరుకుంటారు. కానీ, కొందరికీ పళ్లు పసుపు పచ్చగా మారుతుంటాయి. ఇలాంటి పళ్ల కారణంగా వారు నలుగురిలో నవ్వడానికి కూడా వెనుకాడతారు.మనం తినే ఆహారాలు, తాగే పానీయాలు, వయస్సు కారణంగా దంతాల సమస్యలకు కారణమవుతాయంటున్నారు నిపుణులు. అయితే, పళ్లపై పేరుకుపోయిన పసుపు రంగును తొలగించడానికి అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. అయినా కూడా ఎలాంటి లాభం ఉండదు. కానీ, ఇంట్లో లభించే కొన్ని పదార్థాలు ఉపయోగించడం వల్ల మీ దంతాలు తెల్లగా ముత్యాల్ల మెరుస్తాయి. అంతేకాదు.. చిగుళ్లు ఆరోగ్యంగా కూడా ఉంటాయి. అలాంటి పదార్థాలేవో ఇక్కడ తెలుసుకుందాం..ఉప్పు..ఉప్పును ఉపయోగించి పళ్లపై పేరుకుపోయిన మరకలను తొలగించుకోవచ్చు.ఇందుకోసం కొద్దిగా ఉప్పు వేలితో తీసుకుని దంతాలను తోముకోవడం వల్ల పసుపు రంగు తొలగిపోయి తెల్లని రంగు వస్తుంది. సుమారు 1-2 నిమిషాలు ఉప్పుతో మీ దంతాలను బ్రష్ చేయండి. అంతేగానీ, పళ్లను గట్టిగా రుద్దకుండా జాగ్రత్తగా తోముకోవాలి.. ఎందుకంటే ఎక్కువ గట్టిగా బ్రష్ చేయడం వల్ల పంటి ఎనామిల్, చిగుళ్లు దెబ్బతింటాయి. బ్రష్ చేసిన తర్వాత మీ నోటిని నీటితో బాగా కడగాలి. ఇలా రోజూ చేయడం వల్ల దంతాలకు రంగు వస్తుంది.కొబ్బరి నూనె పుల్లింగ్ కూడా నోటిని శుభ్రపరుస్తుంది. చిగుళ్ళ ఆరోగ్యానికి మంచిది. పుసుపు దంతాలు తెల్లగా మారుతాయి. మీ నోటిలో నూనె పోసుకున్న తర్వాత, 10-20 నిమిషాల పాటు పుక్కిల్లించాలి.. ఇది నోటిలోని అన్ని భాగాలకు చేరేలా చూసుకోవాలి. ఇందుకోసం మంచి స్వచ్ఛమైన కొబ్బరి నూనెను మాత్రమే ఉపయోగించాలి.

## గది అందాన్ని పెంచే గోడ చిత్రాలు



కళలపై ఆసక్తి ఉండేవారు...ఇంటి అలంకరణలో వాటిని చేర్చుకోవాలని ఉవ్విళ్లూరుతుంటారు. వాటిలో చిత్ర కళ తీరే వేరు. దీంతో గోడల అందాన్ని రెట్టింపు చేయొచ్చనీ, అయితే, వీటి ఎంపికలో మాత్రం మన అభిరుచి కనిపించాలని సూచిస్తున్నారు నిపుణులు.ఇంట్లోకి అడుగుపెట్టిన వెంటనే కనిపించే ముందుగది, హాల్‌లోని గోడను ఆకర్షణీయంగా కనిపించేలా తీర్చిదిద్దాలంటే రవివర్మ వంటి కళాకారుల కుంచె నుండి జాలువారిన మహారాణి కళాఖండం ఎంపిక మంచిది. అలాగే సృజనాత్మకత ఉట్టిపడే గిరిజన, జానపద లేదా గ్రామీణ సంస్కృతి ప్రతిఫలించే చిత్రాలను కూడా ముందుగది గోడకు అలంకరణగా అమర్చొచ్చు. సాధనకు.. మనసుకు నచ్చిన సంగీతం వినేవారికి ముందుగదిలో వాలుకుర్చీ లేదా ఊయల ఏర్పాటు ఉంటే గది గోడకు వర్లీ లేదా తం జావూరు చిత్రలేఖనం సరైన ఎంపిక. అలాగే పడకగది గోడపై ఫ్రేంలో గులాబీలు విరబూసిన తోట లేదా కడలితీరం వంటివి మన సుకు ప్రశాంతత అందిస్తాయి.సహజంగా.. ఆఫీస్ వర్క్ లేదా పిల్లల గోడలకు ప్రకృతిని అద్దేలా గోడంతా పెయింటింగ్ వేయించుకోవచ్చు.

# సంజయ్ తల్లిదండ్రులను పరామర్శించిన ఆర్జేసి కృష్ణ



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 20 (అక్షరంన్యూస్)

ఇటీవల రాజీవ్ గృహ ప్రాంతంలో మరణించిన ఎస్.బి. ఐ.టి. కళాశాల పూర్వ విద్యార్థి పందెపు సంజయ్ తల్లిదండ్రుల ను ఎస్.బి. ఐ.టి., ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ సోమవారం పరామర్శించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘటన పై అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరపాలని కోరారు.తాను కూడా ఈ విషయమై అధికారుల తో మాట్లాడుతానని తెలిపారు.భవిష్యత్ లో తాము కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్తా సీతారాములు, కళాశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్,అకడమిక్ డైరెక్టర్ గుండాల ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఆర్టిజన్ల జేఏసీ దీక్షలు ప్రారంభం...

**ప్రారంభించిన ఎస్ కే అన్వర్ , ఎం.ప్రసాద్**




ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 20 (అక్షరంన్యూస్)

ఖమ్మం : విద్యుత్ సంస్థలలో అనేక ఏళ్ల తరబడి అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న కార్మికులను వారి అర్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని రాష్ట్రవ్యాప్త జేఏసీ పిలుపులో భాగంగా ఈరోజు ఖమ్మం న్ పీడీసీఎల్.స్.ఇ కార్యాలయం ఎదుట ఐదు రోజుల దీక్షలు ప్రారంభమయ్యాయి . ఈ దీక్షలలో , జేఏసీ చైర్మన్ గంటా శ్రీనివాసరావు , కన్వీనర్ కాముని ఉపేందర్ , నాయకులు అన్వర్ , కో కన్వీనర్ ఎల్వీ కృష్ణారావు , కో చైర్మన్ ధరావత్ గోపి , సహాయ కార్యదర్శి బాధావత్ చందర్ , ఫైనాన్షియల్ సెక్రెటరీ జక్కంపూడి నరేష్ , ఆర్గనైజషన్ కార్యదర్శి ఎం. సంధ్యారాణి , బి.నాగేశ్వరరావు , ఈ.నరేష్ , ఎస్.కె రంజాన్ వలి , డి.రవికుమార్ , జి.నాగరాజు , అప్పిరెడ్డి , జానయ్య , ఆర్ రాజు తదితర కార్మికులు పాల్గొన్నారు . ఈ యొక్క దీక్ష శిబిరాన్ని రాష్ట్ర జేఏసీ బాధ్యులు ఖమ్మం జిల్లా ఇన్చార్జిపేట్ చెప్పమ్మా , ఎన్నమల్ల.నరేందర్ , పాల్గొన్నారు . వీరికి వివిధ విద్యుత్ సంఘాల నాయకులు , సీఐటీయూ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ప్రసాద్ , 1535 నాయకులు బి విఎస్ మూర్తి , కంపెనీ కార్యదర్శి , ముడిక శ్రీనివాస్ , టీ ఆర్ వి కె ఎన్ జిల్లా అధ్యక్షులు.బి.ఉపేందర్ , 1104 వి.కిరీటా , చారి , నాయకులు తమ సంఘీభావనను మద్దతును తెలిపారు . ఐదు రోజులుగా జరిగే ఈ కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని నిర్వాహకులు తెలియపరిచినారు . ప్రభుత్వము అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని , ఆర్టిజన్ల కన్వర్షన్ చేయడం వల్ల విద్యుత్ సంస్థలపై పెద్దగా భారం పడదని ఈ సందర్భంగా పేర్కొన్నారు . కావున యాజమాన్యము , ప్రభుత్వము కలగజేసుకొని వెంటనే ఈ కార్మికులకి న్యాయం చేయాలని జేఏసీ డిమాండ్ చేసింది . ఈ డిమాండ్ ని నెరవేరని పక్షములు రాబోయే రోజులలో కార్మికులు ప్రత్యక్ష ఆందోళనకు దిగవలసి వస్తుందని అన్నారు .

## నూతన రేషన్ కార్డు లబ్ధిదారుల సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తాం - కమిషనర్ శరత్చంద్ర




రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 20/ అక్షరం న్యూస్ :

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతన రేషన్ కార్డుల లబ్ధిదారుల సర్వేలో ప్రజల నుంచి సేకరించిన వివరాలను పారదర్శకంగా నమోదు చేయాలని కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర స్పష్టం చేశారు. కార్పోరేషన్ కార్యాలయంలో కమిషనర్ శరత్చంద్ర అధ్యక్షతన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్డులలో సర్వే ప్రక్రియ ఉండనున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఎక్కడ ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా ప్రక్రియ పూర్తి చేయాలని, ఏవైనా తలెత్తితే ఉన్నతాధికారులకు తెలియజేయాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఈ మంజులత, డిప్యూటీ ఈఈ జి యాదయ్య, సూపర్వైజర్, వార్డు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలి..

- **ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలి..**
- **వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దు..**
- **మితిమీరిన వేగం ప్రమాదకరం..**
- **వైరా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర**




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 20 (అక్షరంన్యూస్)

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమంవైరా పట్టణంలోని ఆటో డ్రైవర్లకుఅసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్. రవిచంద్ర సోమవారం కల్పించారు.

సందర్భంగా ఆయన మాట్లాడుతూ లెర్నర్స్ లైసెన్స్ , డ్రైవింగ్ లైసెన్స్, వాహనాలు రిజిస్ట్రేషన్ కొరకు వచ్చిన దరఖాస్తు దారులకు , మాట్లాడుతూ.. ట్రాన్స్పోర్ట్ వాహనాల ఫిట్నెస్ కొరకు వచ్చిన డ్రైవర్స్ కు, రోడ్డు పైన వాహనాలు నడిపేటప్పుడు ముఖ్యంగా మూల మలుపులు, క్రాస్ రోడ్డులు వద్ద , ఇరుకు వంతెన మీద ఓవర్ టేక్ చేసేటప్పుడు ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున.. ఆయా సందర్భాల బట్టి వేగం తగ్గించుకొనుట,హార్న్ మోగించడం, అవసరమైతే ఒక్క క్షణం ఆగటం తప్పనిసరిగా అని ఉదాహరణల సహితంగా గతంలో పరిసర ప్రాంతాలలో జరిగిన ప్రమాదాలను గుర్తు చేశారు. ప్రమాదాలు జరిగిన ప్రాణ నష్టం జరగకుండా హెల్మెట్, సీటు బెల్ట్ రక్షిస్తుందని తప్పనిసరిగా ధరించాలని సూచిస్తూ ...హెల్మెట్ మీద..ముందు, వెనుక వైపున .. “నన్ను ధరించు - నిన్ను రక్షిస్తా” అనే నినాదాన్ని రేడియం స్టికర్స్ తో అంటించి..ద్విచక్ర వాహన డ్రైవర్స్ హెల్మెట్ ధరించడం వలన తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు..కారులో ప్రయాణం చేసేటప్పుడు సీట్ బెల్ట్ తప్పకుండా పెట్టుకోవాలని తెలియ జేశారు..సెల్ ఫోన్ లో మాట్లాడుతూ, మద్యం మత్తులో, నిద్ర మత్తులో వాహనాలు నడిపినట్లయితే ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని వివరించారు.. అదేవిధంగా..18 సంవత్సరాల లోపు పిల్లలు (మైనర్లకు) వాహనాలు నడుపుట చట్టరీత్యా నేరం శిక్షహార్హులు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుల్ వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం భూమిలేని పేదలందరికీ వర్తింపజేయాలి...

- **కార్పొరేషన్ పరిధిలోనీ వ్యవసాయ కార్మికులందరికీ 12 వేలు ఇవ్వాలి...**
- **జాబ్ కార్డ్ ఇచ్చి ఉపాధి హామీ పనులు చూపాలి..**
- **సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్**
- **ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీజ కు వినతి పత్రం అందజేత..**



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 20 (అక్షరంన్యూస్)

ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాధపాలెం మండలానికి చెందిన భూమిలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఉపాధి హామీ పనితో సంబంధం లేకుండా వర్తింపజేయాలని సీపీఐ (ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం నాడు సీపీఐ (ఎం) రఘునాధపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీజ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వై విక్రమ్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో వందలాదిమంది ప్రజలు ఈ పథకానికి దరఖాస్తులు చేసి ఉన్నారని వారన్నారు. కానీ పథకం అమలు తీరు వచ్చేసరికి నామమాత్రంగా లబ్ధిదారులందరీని కుదించినట్టుగా కనబడుతుందన్నారు. గ్రామంలో భూమిలేని పేదలు అనేకమంది ఉంటే కేవలం గ్రామానికి 10 నుంచి 20, 30 మందిని మాత్రమే లబ్ధిదారులుగా లిస్టు ప్రకటించారని వారు తెలియజేశారు. ఉపాధి హామీ పనితో సంబంధం లేకుండా భూమిలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద 12000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో కూడా విలీనమైన గ్రామాల్లో నేటికీ వ్యవసాయ ఆధారిత ప్రాంతాలు ఉన్నాయని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో ఉన్న వ్యవసాయ కూలీలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలో పేదలకు వర్తించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం సంవత్సరానికి 12 వేల రూపాయలు వర్తింపచేయాలన్నారు. ఇప్పటికే పేదలకు ఉపాధి హామీ కోల్పోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో ఉపాధి హామీ పనులు పేదలకు కల్పించే విధంగా ప్రజలందరికీ ఉపాధి హామీ జాబ్ కార్డులు ఇప్పించేందుకు చొరవ చూపాలని, లేనిపక్షంలో పేదలను సమీకరించి ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రఘునాధపాలెం మండల కార్యదర్శి ఎస్ నవీన్ రెడ్డి, నాయకులు షేక్ రహీం, అక్బర్, మైబు, షరీఫ్, యాకూబ్, లాల్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డ్ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

మణికొండ బీఆర్ఎస్ పార్టీ డిమాండ్



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 20/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డు లబ్ధిదారుల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాల అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మణికొండ మున్సిపల్ కమిషనర్ గుట్టుచప్పుడు కాకుండా జనవరి 16 వ తేదీన సర్క్యులర్ జారీ చేయడం పట్ల వారు విస్మయం వ్యక్తం చేశారు. ఈ నెల 21, 22 వ తేదీలలో మణికొండ మున్సిపల్ పరిధిలో వార్డు సభ నిర్వహిస్తున్నట్లు నామమాత్రపు సర్క్యులర్ ఎలా జారీ చేశారని ప్రశ్నించారు. వార్డు సభ నిర్వహించే ప్రాంతాన్ని సమయాన్ని ప్రజలకు తెలియజేయాల్సిన అవసరాన్ని వారు గుర్తు చేశారు. మున్సిపల్ కమిషనర్ తీరు సమంజసంగా లేదని అన్నారు. గుర్తు చప్పుడు కాకుండా సర్క్యులర్ జారీ చేసి ఎవరికి మేలు చేయాలని చూస్తున్నారని ప్రశ్నించారు. మున్సిపల్ కమిషనర్ లబ్ధిదారుల ఎంపిక గురించి స్తబ్దుగా ఉండడం పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు. అర్హులైన వారికి మాత్రమే పారదర్శకంగా లబ్ధి చేకూరాలని అన్నారు. ఇలాంటి చర్యలను బిఆర్ఎస్ పార్టీ సహించబోదని, ప్రజాక్షేత్రంలో ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. తక్షణమే అధికారులు స్పందించి ప్రజలకు రేషన్ కార్డుల జారీ గురించి విస్తృత ప్రచారం చేయాలని డిమాండ్ చేశారు.

## కబ్జాలతో కుంచించుకు పోతున్న ఖానాపురం చెరువుని రక్షించండి...

**అధికారులకు సిపిఎం వినతి**



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 20 (అక్షరంన్యూస్)

ఖానాపురం హవేలి: ఖానాపురం చెరువు చుట్టూ ఉన్న ప్రాంతం మరియు చెరువుకి వెళ్లడానికి ఇల్లెందు మెయిన్ రోడ్ నుంచి డొంక రోడ్డు చెరువు చుట్టూ ఉన్న డొంక రోడ్డు క్రమేపి ఆక్రమణలకు గురవుతున్నదని, ఈ ఆక్రమణల వలన రాను రాను చెరువు కుంచించుకు పోతున్నదని అడిగే వారు లేక కబ్జాదారులు ఇష్టారీతిగా చెరువు స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని, ఇదంతా గతంలో ఉన్న మరియు ప్రస్తుత అధికార పార్టీ నాయకుల అండదండలతో, అధికార బలంతో జరుగుతున్నదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ ఆరోపించారు, తక్షణమే అధికారులు స్పందించి ఖానాపురం చెరువును కబ్జాదారుల నుండి రక్షించి చెరువు చుట్టూ ఉన్న డొంక రోడ్డును ఫార్మేషన్ చేయాలని, ఇల్లందు మెయిన్ రోడ్డు నుండి చెరువు కట్టకు వెళ్లే దారిని కూడా రోడ్డు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. సోమవారం ఖానాపురం హవేలీ సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో నాయకులు ఖానాపురం చెరువును, కబ్జాకు గురైన స్థలాలను పరిశీలించడం జరిగింది, ఈ సందర్భంగా సిపిఎం హవేలి మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు మాట్లాడుతూ గతంలో ఈ చెరువు నుండి నీటిని వ్యవసాయ భూములకు వాడుకునే వారని క్రమేపి ఖమ్మం నగరం విస్తరణలో భాగంగా ఖానాపురం గ్రామం కూడా విస్తరించి చిన్నచిన్న కాలనీలు, ప్రాంతాలుగా విస్తరించి ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం వల్ల ఆ ప్రాంతంలో ఉన్నటువంటి మురికి నీటితోపాటు పైన ఉన్న పాండురంగాపురం, జయనగర్ డ్రైనేజీ వాటర్ అంతా చెరువులోకి వదలటం వల్ల చెరువులో నీరు కూడా కలుషితమై చేపలు పట్టుకునే బెస్త వారికి కూడా ఇబ్బందికరంగా తయారైందని, అలాగే చెరువు అలుగు వద్ద రంధ్రం పడి నీరు వృధాగా కిందకు పోతుందని వృధాగా పోయే నీటిని ఆగేవిధంగా చర్యలు చేపట్టాలని, ఈ సమస్యలపై ఖమ్మం కమిషనర్ గారు చొరవ తీసుకొని చెరువు నీరు కలుషితం కాకుండా చూడాలని కోరారు, లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య, ఎస్ నవీన్ రెడ్డి, డివిజన్ కమిటీ సభ్యులు పోతురాజు వెంకటి, కత్తుల అమరావతి, గాలి వెంకటాద్రి, మండల నాయకులు జట్ల ఆనందరావు, నల్లమల సత్యనారాయణ, మాచర్ల గోపాల్, వేదగిరి మురహరి, గడిపల్లి వెంకటేశ్వరరావు, స్థానికులు రామాచారి, వాకధాని శ్రీహరి, బుడిగ శ్రీను, పిన్నింటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా హాస్పటల్ శానిటేషన్ కార్మికుల వేతనాలు విడుదల చేయాలి

- ఎం. బి నర్సారెడ్డి సిఐటియు పట్టణ కన్వీనర్
- సిఐటియు ఆధ్వర్యంలో ఐటీడీఏ పీవో రాహుల్ కి వినతి పత్రం.



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 20/ అక్షరం న్యూస్ : ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ మరియు పేషెంట్ కేర్ సెక్యూరిటీ ఇతర విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు సుమారు 100 మంది కార్మికుల కు గత ఐదు నెలలు గా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సోమవారం ఐటిడిఏ ప్రజా దర్బార్ లో పీవో రాహుల్ కి సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ ఏరియా హాస్పిటల్ కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడుతూ అనేకమార్లు సూపర్నెంట్ మరియు డి సి హెచ్ ,పిఓ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త సంవత్సరం రోజున అలాగే సంక్రాంతి పండగ సందర్భంగా కూడా వేతనాలు లేక కనీసం పిల్లలకు బట్టలు కొనుక్కొని పండగ జరుపుకునే పరిస్థితి లేకపోయినదని అన్నారు. కార్మికులు పండగ పూట కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితి కాంట్రాక్టర్ కల్పించారని ఆరోపించారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గొప్పలు చెబుతూ అన్ని సమస్యలకు మేము పరిష్కారం చేస్తామని అందరి బకాయిలకు మేము డబ్బులు చెల్లిస్తామని బూటకపు వాగ్దానాలు చేస్తూ కార్మికులను మోసం చేస్తుందని ఆరోపించారు. ఈ ప్రభుత్వం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని కార్మికుల వేతనాలు మరియు ఇతర సమస్యలను పరిష్కరించాలని లేనియెడల భవిష్యత్తులో జరిగే పరిణామాలకి ప్రభుత్వం మరియు అధికారుల బాధ్యత వహించాలని హెచ్చరించారు. కార్మికుల వినతి పత్రాన్ని స్వీకరించిన ఐటిడిఏ పిఓ బి రాహుల్ మాట్లాడుతూ కార్మికుల వేతనాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రస్తుత కాంట్రాక్టు ఏజెన్సీని రద్దుచేసి త్వరలోనే కొత్త వారిని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమస్య పరిష్కారం కాకపోతే దీర్ఘకాలిక సమ్మె చేపడతామని నర్సారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగరాజు హాస్పిటల్ యూనియన్ కార్మికులు రమ , వెంకటరమణ, కుమారి, సరిత, మెహబూబ్, రమణ, కుమారి లు పాల్గొన్నారు.

# ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మహాధర్నా

**ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మహాధర్నా**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 20 /అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోనీ అన్ని ఐటీడీఏ(భద్రాచలం,ఉట్నూర్,ఎటర్నగరం) ల ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం తీసుకోవడం జరిగింది. దానిలో భాగంగానే ఈరోజు భద్రాచలం కేంద్రం లో హనుమాన్ పార్కు( బ్రిడ్జి సెంటర్ )నుంచి ఐటీడీఏ కార్యాలయం భద్రాచలం వరకు ర్యాలీగా వచ్చి అనంతరం పిఓ ఐటీడీఏ రాహుల్ ఐఏఎస్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

డిమాండ్స్ తెలంగాణ రాష్ట్రంలో జీవో ఎంఎస్ ఎన్ఓ : 3 మరియు దాని అనుబంధ జీవో ను కలిపి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీలకు 100 శాతం రిజర్వేషన్ తో ఒక చట్టం చేయాలి తెలంగాణ ప్రాంతంలో నీ ఏజెన్సీలో 1/ 70 చట్టం పటిష్టంగా అమలు కావాలి. ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం ని ప్రతిష్టంగా అమలుపరుస్తూ సర్వే చేసిన ప్రతి ఆదివాసికి పోడుభూమి హక్కు పత్రం ఇచ్చి ఆదివాసీలను సొంత సాగుదారులుగా గుర్తించాలి. ఏజెన్సీ ప్రాంతంలో పేసా చట్టం పటిష్టంగా అమలు చేయాలి పంచాయతీరాజ్ చట్టం ని రద్దు చేయాలి. తెలంగాణ రాష్ట్రంలోని ఏకలవ్య మోడల్ సెంట్రల్ స్కూల్స్ లలో 90% ఆదివాసి విద్యార్థినీ విద్యార్థుల చేతనే అడ్మిషన్స్ భర్తీ చేయాలి.

ఆదివాసీలు సాగు చేస్తున్న భూములలో అందరికీ ఉచిత బోర్వెల్స్ కరెంట్ సబ్సిడీ కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలి. మొదలగు డిమాండ్స్ తో పిఓ ఐటీడిఏ ని కలిసి వారి వివరణ తీసుకోవడం జరిగింది. దానికి పిఓ ఐటీడీఏ సానుకూలంగా స్పందించి ఇచ్చిన అర్జీలు అన్నింటిని తన దగ్గర ఉన్నంత మేరకు పరిష్కరిస్తానని,

ప్రభుత్వం ద్వారా అయ్యే పనులను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందిస్తానని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతి అధ్యక్షులు దాట్ల నాగేశ్వరావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు రాష్ట్ర కోశాధికారి కొరస వెంకటేశ్వర్లు రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఈసాల సురేష్ రాష్ట్ర కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు కార్యక్రమానికి సంఘీభావం ఏ టి ఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరు జయ బాబు రాష్ట్ర కార్యదర్శి సవలం వీరస్వామి జిల్లా కార్యదర్శి ఎన్ సత్యనారాయణ అదేవిధంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య దొర జిల్లా నాయకులు సోయం మల్లుదొర కుంజసెనబాబు తూర్పం రవి వాగపోయిన శీను సనప గోవర్ధన్ బట్ట కనకరాజు పూనం రమణబాబు,రమేష్, చింత ఉపేందర్, కల్తి కోటయ్య, ఈసాల రవి దొర.

మహిళా సంక్షేమ పరిషత్ నాయకురాలు బి.నాగమణి మడి ధనలక్ష్మి కొమరం లావణ్య ఏర్ప సుజాత సోవలం రమణ చంద్రమ్మ పూనమ్ నాగమణి కాసులమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ అయిన రైతులు తిరిగి రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలి..

**రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**

భద్రాద్రి కొత్తగూడెం, పాల్వంచ, జనవరి 20 (అక్షరంన్యూస్)

4 వ విడత రుణమాఫీ అయిన రైతులు దరఖాస్తు చేసుకొని, తిరిగి రుణాలు పొందాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పాల్వంచ సహకార సంఘం కార్యాలయంలో పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సొసైటీ నుండి 4 వ విడత రుణమాఫీ క్రింద 99 మంది రైతులకు 35 లక్షల రుణమాఫీ అయిందనీ, తిరిగి వారు దరఖాస్తు చేసుకుంటే వారికి అదే పైకము రుణముగా ఇవ్వబడుతుందన్నారు. రైతులు సకాలంలో రుణాలు రెన్యూవల్ చేసుకొని 7 శాతం వడ్డీని వినియోగించుకోవాలని అన్నారు. సొసైటీ ద్వారా ఎమ్మార్పీ ధరలకే ఎరువులు పంపిణి చేస్తున్నామన్నారు. త్వరలోనే సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు నిలిపివేయనున్నామన్నారు. రైతులకు సొసైటీ ద్వారా చేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ



కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామమోహనరావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, సామా జనార్దన్ రెడ్డి, జరబన సీతారాంబాబు, యర్రంశెట్టి మధుసూధనరావు, మైనేని వెంకటేశ్వరరావు, భూక్యా కిషన్, సొసైటీసిఈఓ జి. లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## డిసిఎంఎస్ ద్వారా నేటి వరకు 3,50,000 క్వింటాళ్ళ ధాన్యం కొనుగోళ్లు...

- రైతులు పండించిన ధాన్యాన్ని డిసిఎంఎస్ ద్వారా నిర్వహించే కొనుగోలు కేంద్రాలకు త్వరతగతిన తీసుకురావాలి...
- రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల



భద్రాద్రి కొత్తగూడెం, పాల్వంచ, జనవరి 20 (అక్షరంన్యూస్)

జిల్లా కేంద్ర సహకార మార్కెటింగ్ శాఖ (డీసీఎంఎస్ ) ద్వారా నేటి వరకు ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో సుమారు 99 కోట్ల విలువ గల 3,50,000 క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు చేశామని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మంలోని డిసిఎంఎస్ కార్యాలయంలో సోమవారం పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని 29 సెంటర్ల ద్వారా 2.56 లక్షల క్వింటాళ్లు, భద్రాద్రి జిల్లాలోని 11 సెంటర్ల ద్వారా 94 వేల క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు చేశామన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని డిసిఎంఎస్ ద్వారా నిర్వహించే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. త్వరలో కొనుగోలు కేంద్రాలను నిలిపివేయనున్నామన్నారు. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్ల రైతులు డిసిఎంఎస్ ద్వారా నిర్వహించే కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ సమావేశంలో పాలకవర్గం సభ్యులు పరుచూరి రవికుమార్, జక్కుల లక్ష్మయ్య, కుంచపు వెంకటేశ్వర్లు, తోళ్ల కోటయ్య, మారుతీ ఏటయ్య, డిసిఎంఎస్ బిజినెస్ మేనేజర్ కె. సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు లిస్ట్ లో పేరు లేకపోతే ఆందోళన చెందావద్దు : కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 20/ అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ లో రేషన్ కార్డును ఆశించే లబ్ధిదారులు లిస్టులో పేరు రాకపోతే గురువారం ఉదయం 11 గంటలకు ఖానాపూర్ వార్డ్ ఆఫీస్కు రావాలని కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి సూచించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. రేషన్ కార్డు లిస్టులో పేరు రాకపోతే ఈ నెల 23వ తేదీన ఉదయం 11 గంటలకు వార్డ్ ఆఫీసుకు ఆధార్ కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రాలను వెంట తీసుకొని రావాలని అన్నారు. పేరు నమోదు చేసుకునేందుకు ఈ పత్రాలు అవసరమని సూచించారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులైన వారికి తప్పకుండా కార్డులు వచ్చేలా చూస్తామని అన్నారు.

## రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 20 /అక్షరం న్యూస్ : ప్రజలు, విద్యార్థులు వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ రూల్స్ పైన అవగాహన కలిగి ఉండాలని భద్రాచలం టౌన్ ఎస్ఐ విజయలక్ష్మి సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం అసిస్టెంట్ ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు ఎస్ఐ విజయ లక్ష్మి తమ సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ ఎస్ఐ విజయలక్ష్మి మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్టు ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోన వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం, బైక్ పైన స్టంట్ లువంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. ఈ విషయాలను విద్యార్థులు తమ తల్లిదండ్రులతో పాటు ఇతరులకు కూడా అర్థమయ్యేలా చెప్పాలని టౌన్ ఎస్ ఐ విజయలక్ష్మి సూచించారు. విద్యార్థినులు సెల్ ఫోన్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మరియు సమాచారాన్ని ఎంత వరకు మాధ్యమాల్లో షేర్ చెయ్యాలి లిమిటేషన్స్ గురించి, డిజిటల్ అరెస్టు గురించి వివరించారు, ఈ కార్యక్రమం లో ఎస్ ఐ విజయ లక్ష్మి మరియు సిబ్బందితో పాటుగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ హెచ్ఎం రాములపై దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలి

- టి ఎస్ యు టి ఎఫ్ ఆధ్వర్యం లో ఈ రోజు 20.01.2025 న పాఠశాలల్లో టీచర్లు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన
- ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 20 /అక్షరం న్యూస్ : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై డిసెంబర్ 23 న కొందరు వ్యక్తులు పాఠశాలలోకి చొరబడి విచక్షణ రహితంగా మూకదాడికి పాల్పడ్డారు. ఈ సంఘటనపై జనవరి 12న తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యాన హైదరాబాదులో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ ఉపాధ్యాయ సంఘాలు పాల్గొని దాడులకు పాల్పడ్డ వారి పైన చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసనగా జనవరి 20న పాఠశాల లకు నల్ల బ్యాడ్జీలు ధరించి హాజరుకావాలని పిలుపు ఇవ్వాలని నిర్ణయించినది.వివిధ సందర్భాల్లో పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై జరుగుతున్న దాడులను ముక్తకంఠంతో ఖండించడం జరిగింది.ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని, పాఠశాలల్లో ఉపాధ్యాయులకు రక్షణ చర్యలు చేపట్టాలని, పాఠశాలలను కుల మత, వర్గ రహిత కేంద్రాలుగా ఉండేట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని అన్ని రకాల పాఠశాలల్లో పని చేస్తున్న టీచర్లు ఈ రోజు 20.01.2025 సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని , మధ్యాహ్నం భోజన విరామ సమయం లో నిరసన ప్రదర్శన చేయాలని తెలంగాణ రాష్ట్రంలోని 23 ఉపాధ్యాయ సంఘాలు పిలుపు ఇచ్చాయి. ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక పిలుపు మేరకు భద్రాచలం మండలం లో అన్ని పాఠశాలలో నిరసన ప్రదర్శన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాలికొన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తోటమల్ల. రమ, ఏటీఎఫ్ జిల్లా నాయకులు జయ బాబు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు ఎస్ విజయ్ కుమార్, మండల కార్యదర్శి కె. శ్రీనివాస్ సీనియర్ నాయకులు రాజశ్రీనివాస్, టి ఎస్ యు టి ఎఫ్ మండల కార్యదర్శులు కె. సైదులు, పుష్పలత, ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా యశోద ఫౌండేషన్ సేవా సమితి మొదటి వార్షికోత్సవం

- డాక్టర్ తెల్లం వెంకట్రావు ఎమ్మెల్యే చే కేక్ కటింగ్, అన్నదానం, బియ్యం పంపిణీ
- ఘనంగా యశోద ఫౌండేషన్ సేవా సమితి మొదటి వార్షికోత్సవం
- డాక్టర్ తెల్లం వెంకట్రావు ఎమ్మెల్యే చే కేక్ కటింగ్, అన్నదానం, బియ్యం పంపిణీ



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జనవరి 20/ అక్షరం న్యూస్ : స్థానిక పరివర్తన యశోద ఫౌండేషన్ సేవ సమితి కార్యాలయం నందు మొదటి వార్షికోత్సవం సందర్భంగా వికలాంగులకు వృద్ధులకు పేదలకు బియ్యం పంపిణీ,అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మనసున్న మహారాజు, పేదల పెద్దదిక్కు భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొనడం జరిగింది. ముందుగా పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి అధ్యక్షులు కొమ్మ గిరి వెంకటేశ్వర్లు 55 వ పుట్టినరోజు మరియు సేవా సమితి మొదటి వారి కోసం సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి వికలాంగులకు వృద్ధులకు పేదలకు బియ్యం పంపిణీ, అన్నదానం చేయడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమానికి సభాధ్యక్షులుగా సేవాసమితి అధ్యక్షులు కొమ్మ గిరి వెంకటేశ్వర్లు వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, డాక్టర్ భాను ప్రసాద్ మాట్లాడుతూ.... పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి వికలాంగులకు పేదలకు చేస్తున్న సేవ అభినందనీయమని, పేదల కోసం సేవాసమితి చేస్తున్న సేవలు కష్టంతో కూడుకున్నవని, కష్టాన్ని కూడా సంతోషంగా అందరికీ తమకున్న దాంట్లో పంచిపెట్టడం ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు. సేవా సమితి చేస్తున్నటువంటి ప్రతి కార్యక్రమానికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమాకాంత్ వెంకట్ రెడ్డి జిందా రాజీవ్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసరావు మరియు ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అలవాల రాజా పెరియార్, జిల్లా సీనియర్ నాయకులు కొప్పుల తిరుపతి మాదిగ,పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి సభ్యులు మానవ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టా శ్రీనివాసరావు వాల్మీకి, అన్నదాత అప్పనదాసు బాబు, మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, ఎంఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు కొప్పుల నాగమణి, మర్మం చిట్టిబాబు మారం ఈశ్వర్ రెడ్డి, జాన్ కుమార్, కోట ప్రభాకర్, కుమార్, రమాదేవి, రాణి, అప్పారావు, మేడ్చల్ లక్ష్మణ్ కొమ్మ గిరి నిహాల్ తదితరులు పాల్గొన్నారు

## మున్సిపాలిటీల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయాలి ..

- ఉపాధి హామీతో సంబంధం లేకుండా పేదలందరికీ 12వేలు ఇవ్వాలి ..
- అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి..
- అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి ..
- వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పెంచిన పెన్షన్లు ఇవ్వాలి..
- సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం.
- సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ధర్నా



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 20 (అక్షరంన్యూస్)

మున్సిపాలిటీల్లోని పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింప చేయాలని సిపిఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అన్నింటినీ పేదలందరికీ అందించాలని డిమాండ్ చేస్తూ వైరా మున్సిపాలిటీ కార్యాలయం ముందు వందలమంది పేద ప్రజలతో కలిసి భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం మున్సిపాలిటీలోని పేదలకు వర్తింపజేయాలని, ఉపాధి హామీతో సంబంధం లేకుండా పేదలందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలని, మున్సిపాలిటీ వార్డుల వారీగా సభలు ఏర్పాటు చేసి అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని, వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పెంచిన పెన్షన్లు అమలు చేయాలని, మహిళలకు 2500 రూపాయల పథకం తోపాటు రాష్ట్ర ప్రభుత్వ హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఉపాధి హామీ పథకం అమలు చేయకపోవడంతో రెక్కల కష్టం మీద బతికే పేదలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో విలీన గ్రామాల మహిళలు ఉపాధి లేక ఇతర గ్రామాలకు రోజు వారిగా కూలి పనులకు వెళ్తున్నారని, పేద మహిళలను ప్రభుత్వం ఆదుకోకపోతే ఎలా అని ప్రశ్నించారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తించకపోతే వైరా మున్సిపాలిటీలో ఉన్న నాలుగు వేల పేద కుటుంబాలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని, ఉపాధి హామీతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మున్సిపాలిటీలోని పేదలందరికీ వర్తింప చేయాలని కోరారు. లేనిపక్షంలో పేదలను సమీకరించి భారీ ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు వినతి పత్రాన్ని అందజేశారు.



ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, మేరుగు సత్యనారాయణ, సుంకర సుధాకర్, మండల కార్యదర్శులు చింతనిప్పు చలపతిరావు, చెరుకుమల్లి కుటుంబరావు, మచ్చా మణి, తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, పారుపల్లి కృష్ణారావు, హరి వేంకటేశ్వరరావు, గుడిమెట్ల రజిత, కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు, సంక్రాంతి నర్సయ్య, గుడిమెట్ల మోహన్ రావు, గుమ్మ నరసింహారావు, షేక్ నాగుల్ పాషా, బాజోజు రమణ, మల్లెంపాటి రామారావు, వాసిరెడ్డి విద్యా సాగర్ రావు, బెజవాడ వీరభద్రం, సంక్రాంతి పురుషోత్తం, యనమద్ది రామకృష్ణ, చిత్తారు నాగరాజు, మల్లెంపాటి ప్రసాదరావు, పారుపల్లి శ్రీనాథ్ బాబు, కొత్త సీతారామయ్య,మాడపాటి మల్లికార్జున్, మాడపాటి వెంకటీ, అమరనేని కృష్ణ, కురుగుంట్ల శ్రీనివాసరావు, రుద్రాక్షుల నరసింహ చారి, వడ్లమూడి మధు, పాసంగులపాటి చలపతిరావు, చావా కళావతి, ఎస్.డి పాషా, దేవుళ్ళ కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల సంక్షేమమే మా ధ్యేయం ... వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం మున్సిపాలిటీ పరిధిలో అమలు చేయాలని సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం ముందు జరిగిన ధర్నాను ఉద్దేశించి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రకటించి అమలు చేస్తుందని తెలిపారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసాతో అమలు చేస్తుందని, ఈ నేపద్యంలో భూమి లేని పేదలకు 12 వేల రూపాయలు అందించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం మున్సిపాలిటీ పరిధిలోని పేదలకు వర్తించే పరిస్థితి లేనందున ఈ పథకాన్ని కూడా మున్సిపాలిటీల్లో వర్తింప చేయాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని, అలాగే సోమవారం జరుగుతున్న వైరా మున్సిపాల్టీ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం పెట్టిస్తానని హామీ ఇచ్చారు. లేనిపక్షంలో మున్సిపాలిటీ పరిధిలోని పేదలకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం వైపు నుంచి ప్రజలకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసేవిధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రజలకు హామీ ఇచ్చారు.

## సీతారామ లింకు కెనాల్ రైతులకు ఎకరాకు 21 లక్ష నష్టపరిహారం. ..



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 20 (అక్షరంన్యూస్)

సీతారామ సీతారామ ప్రాజెక్ట్ రాజు సాగర్ లింకు కెనాల్ భూ బాధితులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎకరాకు 21, నష్టపరిహారం అందించినందుకు నియోజకవర్గ ఎమ్మెల్యేగా రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రాజెక్టు కెనాల్ కు అడిగిన వెంటనే రైతులు పొలాలు ఇచ్చినందుకు శిరస్సు వంచి నమస్కరించారు. నియోజకవర్గంలోని ఏనుకూరు జూలూరుపాడు మండలాల రైతుల రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాల దుర్గాప్రసాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , రైతులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించాలి

**ఎంవిఐ సంఘం వెంకట పుల్లయ్య**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 20/ అక్షరం న్యూస్ : రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం భద్రాచలం రవాణా శాఖ యూనిట్ ఆఫీస్ భద్రాచలం కార్యాలయంలో. లెర్నర్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, మోటార్ సైకిల్ రిజిస్ట్రేషన్, ఆటో రిజిస్ట్రేషన్ మరియు ఫిట్నెస్ కు వచ్చిన వాహన దారులకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై రవాణా శాఖ అధికారి సంఘం వెంకట పుల్లయ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించడం, వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, సీటు బెల్ట్ డ్రైవింగ్, మూల మలుపుల వద్ద నిదానంగా వెళ్లడం హారన్ కొట్టడం రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు ముందురోజు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలంలలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై వాహనదారులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు ఈ క్రమంలో కార్యాలయం కు వచ్చిన వారితో నియమ నిబంధనలు పాటిస్తాను అనే ప్రతిజ్ఞ కూడా ప్రతి ఒక్కరితో చేయించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సంఘం వెంకట పుల్లయ్య అన్నారు.

## సాం పెట్రోడ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 20 పెద్ద జిల్లా అక్షరం న్యూస్

అమెరికాలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌరవ రాహుల్ గాంధీ దగ్గరి సన్నిహితులు సినియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యామ్ పెట్రోడ ను మర్యాదపూర్వకంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మరియు వారి సతీమణి మక్కాన్సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాగూర్ సోమవారం కలిశారు.వీరి వెంట సమ్ మరియు వారి సంబంధించిన బృందం తదితరులు ఉన్నారు

## రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకోవాలి

**2వవార్డు కౌన్సిలర్ మహేశ్వరి విద్యాసాగర్**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 20/ అక్షరం న్యూస్:నూతన రేషన్ కార్డు రేషన్ కార్డులో కుటుంబసభ్యుల పేర్లు చేర్చుటకు ఇందిరమ్మ ఇళ్ల రైతు భరోసా కోసంఎల్లారెడ్డి 2వార్డు ప్రజలకై వార్డుసభ నిర్వహించి నూతన దరఖాస్తులు స్వీకరించబడతా యని మునిసిపల్ 2వ వార్డ్ కౌన్సిలర్ మంచిర్యాల మహేశ్వరి విద్యాసాగర్ సూచించారు నేడు ఉదయం 9 గంటల నుండి పోచమ్మ గుడి ఆవరణలో నిర్వహించే వార్డ్ సభలో పాల్గొని ఇట్టి అవకాశాన్ని వార్డులోని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు

## లైఫ్ సర్టిఫికెట్ క్యాంప్ వినియోగించుకోండి

**జి.భూషణ్ రావు అధ్యక్షులు, టీ ఎస్ జి ఆర్ ఈ ఏ**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 20/ అక్షరం న్యూస్ : ఈరోజు భద్రాచలం, పెన్షనర్ల భవన్ నందు తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం, భద్రాచలం యూనిట్ వారు లైఫ్ సర్టిఫికెట్ క్యాంప్ ప్రారంభించడం జరిగింది. ఈ సర్టిఫికెట్ డిజిటల్ విధానం ద్వారా ఫేస్ మరియు బయోమెట్రిక్ అతంటికేషన్ విధానంలో మీసేవ టిఎఫ్ పోలియో, జీవన ప్రమాణం ద్వారా సదరు పెన్షనర్ దారులకు లైఫ్ సర్టిఫికెట్ అందించడం జరుగుతుందని క్యాంపు సుమారు ఈనెల 31 వరకు కార్యాలయం నందు ప్రతిరోజు పదింటి నుంచి 1.గంట వరకు నిర్వహించబడునని పెన్షనర్ దారులు ఈ క్యాంపు ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతేకాక సదరు పెన్షన్దారులు ఎవరైనా అనారోగ్యంగా ఉండి కదలలేని పరిస్థితుల్లో ఉంటే వారి వివరాలు సంఘం వారికి తెలిపినట్లయితే లైఫ్ సర్టిఫికెట్ అథెంటిఫికేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జిఆర్ఏ కార్యదర్శి జి వెంకన్న, కోశాధికారి ఎస్ హనుమంతరావు,వై.ఉపాధ్యక్షులు రామచంద్రరావు, జీవి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె మాణిక్య కుమారి,పబ్లిసిటీ సెక్రెటరీ జి. తులసి దాస్ శేఖర్ , సిహెచ్ నరసింహులు మరియు పెన్షన్ దారులు పాల్గొనడం జరిగింది.

## ఐనవోలు మల్లికార్జున స్వామి ని దర్శించుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరిదంపతులు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) జనవరి 20:
మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపెళ్లి రోజు సందర్భంగా ఐనవోలు మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఈవో ఎమ్మెల్యే దంపతులకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారికీ ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వినయ రాణి దంపతులకు స్వామి వారి ఆశీర్వచనలు అందజేశారు. అనంతరం ఆలయ ఈవో శాలువాతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు, తెలంగాణ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కొండెక్కిన కోడి, చుక్కల్లో ధరలు, వ్యాపారం లేక విలవిల పోతున్న చికెన్ దుఖానాలు..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం / జనవరి 20/ అక్షరం న్యూస్
సంక్రాంతి పుణ్యమా అంటూ చికెన్ ధరలుకు రెక్కలు వచ్చాయని స్థానిక చికెన్ షాప్ ఓనర్లు వ్యాపారాలు లేక దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. రాత్రికి రాత్రే హఠాత్తుగా కిలో మాంసం ధరకు 40 రూపాయల పెరగడంతో వినియోగదా రులు లేక, మాంసం కొనేవారు రాక పెట్టుబడి పెట్టుకున్న వ్యాపారస్తులు ఖాళీగా కూర్చున్నారు. కోళ్ల పౌల్ట్రీ ఓనర్లు నిర్ణయించిన ధరకే షాపులలో చికెన్ అమ్మాల్సి వస్తుందని వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు చేసి చికెన్ దుకాణాలు నడుపుకునే వ్యాపారవేత్తలు ప్రభుత్వం నుండి ఏదైనా ఆర్థిక సహాయం అందిస్తారని ఆశగా ఎదురుచూస్తున్నారు.

## ఖమ్మం కమిషనరేట్లో పట్టుబడిన 216 కిలోల గంజాయి దహనం..



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 20 (అక్షరంన్యూస్)
వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నేతృత్వంలో సోమవారం శాస్త్రీయ పద్ధతిలో దహనం చేశారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన, సీజ్ చేసిన 216 కిలోల ఎండు గంజాయిని అడిషనల్ డీసీపీ ఆడ్మీన్ నరేష్ కుమార్, టాస్క్ ఫోర్స్ ఏసీపీ రవి పర్యవేక్షణలో ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గోపాల్‌పేట గ్రామంలో ఉన్న ఏడబ్ల్యూఎం కన్సల్టెన్సీ బైయో వెస్టేజ్ బర్నింగ్ ప్లాంట్ లో దహనం చేశారు.ఖమ్మం త్రీ టౌన్ , ఖమ్మం ఖానాపురం హావేలి,, వేంసూరు, వి.యం.బంజారా, వైరా , ఎర్రుపాలెం ,మధిర ,బోనకల్లు, కారేపల్లి, ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్లకు సంబంధించిన 18 కేసుల్లో గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు జరిపిన నేరస్థులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు అడిషనల్ డిసీపీ తెలిపారు. జిల్లా పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయి సరకును కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు నిర్వీర్యం చేశామన్నారు. కార్యక్రమంలో సీసీఆర్బీ సిఐ స్వామి, తల్లాడబి. ఎస్సై కొండలరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీ సాధారణ సమావేశం..





- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే రామ్ దాస్ నాయక్
- మీరు ఆశించిన అన్ని పనులు మీరు చేసినట్లుగా నే మీ వార్డుల్లో చేసి చేపిస్తా...
- ఎమ్మెల్యే రాందాస్ నాయక్

ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 20 (అక్షరంన్యూస్)
వైరా పురపాలక సంఘం పాలక సభ్యులుగా ఎన్నికైన మీకు ఎవరికీ తగ్గకుండా ఎవరితో మాట పడకుండా పనులు చేయించాలన్న తపన ఉన్న మీకు కొన్ని పనులు కాలేదని అనుకున్నది కాలేదన్న ఆవేదన మిగిలిందని అందరం అన్ని పనులు చేయలేము కానీ మీరు ఆశించిన పనులను మీ వార్డుల్లో మీ పదవీ కాలం ముగిసినా మీరు చేసినట్లుగా నే నేను చేసి చూపిస్తానని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కౌన్సిలర్లకు హామీ ఇచ్చారు. సోమవారం మున్సిపాలిటీ చివరి సాధారణ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వార్డు సభ్యుల అభిప్రాయం తెలుసుకొని మాట్లాడారు. వైరా ప్రాజెక్ట్ గోదావరి నీళ్లు వచ్చే ఏప్రిల్ ,మే నెల నుంచి వచ్చే అవకాశం ఉందని, స్వయంగా ముఖ్యమంత్రి చేత ఆ ప్రాజెక్ట్ ను మంత్రులందరి సహకారం తో సాధించుకున్నట్లు చెప్పారు. చెరువు బజారుకు వెళ్ళే రోడ్డు కాంట్రాక్టర్ ను మార్చుమని త్వరలోరోడ్డు పనులు ప్రారంభిస్తామని తెలిపారు. 100 పడకల ఆసుపత్రినిసమీకృత గురుకుల పాఠశాల ను వైరా కు సాధించుకున్నామని ఇవన్నీ మీ పాలనలోనే సాధించుకున్నట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు అందువలన ఎవరూ అసంతృప్తి తో ఉండొద్దని కోరారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు కౌన్సిలర్లను కో ఆప్షన్ సభ్యులను కార్యాలయ సిబ్బందిని ఘనంగా సత్కరించారు. అనంతరం పాలక మండల సభ్యులు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బోర్ర రాజశేఖర్ ను టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు కౌన్సిలర్లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వనమా విశ్వేశ్వరరావు డాక్టర్ కోటయ్య సురేష్ చల్లగండ్ల నాగేశ్వరరావు అప్పం సురేష్ వేణు మాదినేని సునీత నూకల అన్నపూర్ణ బత్తుల గీత దారెల్లి పవిత్ర కుమారి లగడపాటి లక్ష్మీరాజ్యం బానోతు లక్ష్మీబాయి మరికంటి డిడి కుమారి కన్నెగంటి సునీత కర్నాటి నందిని తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి..కౌన్సిలర్లు..







వైరా ప్రెస్ క్లబ్ కు 110 గజాల స్థలం ఇవ్వాలని తీర్మానం...

ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 20 (అక్షరంన్యూస్)
వైరా మున్సిపాలిటీ కార్యాలయంలో 25వ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ అధ్యక్షతన సోమవారం జరిగింది .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వైరాలో షాదీ ఖానా ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్ పూర్తిచేయాలని 13 వార్డులో డ్రైనేజీ వ్యవస్థ మిగిలి ఉందని వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు సమావేశంలో తెలిపారు. వార్డుల్లో సమస్యలపై సంబంధిత అధికారులు ఎమ్మెల్యే సమక్షంలో కౌన్సిలర్లు తమ అభిప్రాయాలు వెల్లడించారు వార్డులో డ్రైనేజీ లు పూర్తి కాలేదని ఐదో వార్డులో కూరగాయల మార్కెట్ రోడ్డు పూర్తి చేయాలని కౌన్సిలర్లు మాది నేని సునీత వార్డు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. లగడపాటి లక్ష్మీరాజ్యం డాక్టర్ కోటయ్య వనమా విశ్వేశ్వరరావు కర్నాటి నందిని బత్తుల గీత కౌన్సిలర్లు అందరూ వారి వార్డు సమస్యలను ఎమ్మెల్యే వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ వార్డులలో పూర్తికాని పనులన్నిటిని పూర్తి చేస్తానని ఎవరు ఆవేదన చెందవద్దని కౌన్సిలర్లకు సూచించారు. వైరా మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించడమే నా ముఖ్య ధ్యేయమని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు. త్వరలో పెండింగ్లో ఉన్న అన్ని పనులను పూర్తిచేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వైరా ప్రెస్ క్లబ్ కు 110 గజాల స్థలాన్ని ఇవ్వాలని మున్సిపల్ సాధారణ సమావేశంలో తీర్మానం చేశారు ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్ వేణు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలి..

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన జిల్లా కలెక్టర్





ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 20 (అక్షరంన్యూస్)
ప్రజావాణి దరఖాస్తుల కు ప్రాధాన్యత నిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి, సంబంధిత అధికారులకు పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చారు.

ముదిగొండ మండలంలో క్రొత్తగా నియమించబడిన రేషన్ డీలర్లకు కార్డుల విభజన చేయగా, తమకు సంబంధించిన కార్డులకు సంబంధించి రేషన్ బియ్యం దూరం వెళ్ళితీసుకోవడం జరుగుతున్నట్లు, దీంతో ఇబ్బందిగా ఉందని, రేషన్ కార్డుల సమవిభజనకు కోరగా, ఖమ్మం ఆర్డీవో కు పరిష్కారానికి కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం, మత్కేపల్లి నామారం కు చెందిన చిలక సైదులు, తనకు గల సర్వే నెం. 371, 383, 386/ఇ, 387/ఇ2, 388/ఇ2, 293/ఏ, 297 లోని భూమికి విలువ ధ్రువీకరణ పత్రం ఇవ్వగలందులకు కోరగా, ఖమ్మం ఆర్డీవో కు తగుచర్యకు ఆదేశించారు.

వేంసూరు మండలం వేంసూరు గ్రామం నుండి బింగి సత్యనారాయణ, తనకు సర్వే నెం. 103/1/10 లో గల భూమిని రెవెన్యూ అధికారులు పొరపాటున మరొకరి పేరున నమోదుచేసి, పాస్ పుస్తకం జారీచేసారని, విచారించి న్యాయం చేయాలని కోరగా, కల్లూరు ఆర్డీవో కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.

స్థానిక ప్రకాష్ నగర్ నుండి ఓదెల వనిత, తాను దివ్యా%శీ%గురాలినని, తనకు రేషన్ కార్డ్, పెన్షన్ మంజూరుకు కోరగా, డిఆర్డీవో కి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. కల్లూరు మండలం ఎర్రబోయినపల్లె నుండి పొట్రూ భారతమ్మ, తన కుమారులు తన 3 ఎకరాల భూమి తీసుకొని, తనను చూడకుండా గెంటి వేశారని, తన పొలం, తనకు ఇప్పించమని కోరగా, కల్లూరు ఆర్డీవో కు విచారించి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం నుండి ఎస్కె. రహీమ్, తాను పేదవాడినని, తనకు భార్య, ఇద్దరు పిల్లలు, కిరాయి ఇంటిలో అద్దె కట్టలేని పరిస్థితి ఉందని, ఇందిరమ్మ ఇల్లు, ఇంటి స్థలం కానీ ఇప్పించాలని కోరగా, నగరపాలక సంస్థ కమీషనర్ కు పరిశీలనకై ఫార్వార్డ్ చేశారు.కొనిజర్ల మండలం గోపవరం గ్రామం నుండి మార్కాపుడి సుమలత, తాను బి.టెక్. చదువుకొని, నిరుద్యోగిగా ఇంటి వద్ద ఉన్నట్లు, అవుట్ సోర్సింగ్ లో ఉపాధికై కోరగా, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి కి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.

ఏన్కూరు మండలం గార్లఒడ్డు గ్రామం నుండి కొర్ర సీత, తనకు తల్లాడ మండలం గోపాల్ పేట లో గల సర్వే నెం. 241/ఈ/1 గల భూమిని ఆన్లైన్ లో ఎక్కించి, కొత్త పాస్ బుక్ మంజూరుకు కోరగా, అదనపు కలెక్టర్/ఆర్డీవో లకు తగుచర్యకై ఆదేశించారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అరుణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609